


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 17 అక్టోబర్ 2025 15 పేజీలు


## డీసిసి పీఠం రేసులో కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



- 35 ఏళ్ల పార్టీ సేవకు గుర్తింపు లభిస్తుందా..??
- అమాత్యుల అండతో ముందంజలో కోమటిరెడ్డి
- పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీతోనే

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి రేసులో సీనియర్ నాయకుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేరు హాట్‌టాపిక్‌గా మారింది. పార్టీ సీనియర్లు, కార్యకర్తలు, అలాగే స్థానిక అమాత్య నేతల అండదండలతో ఆయన అవకాశాలు బలపడినట్టు ఆయన అనుచరులు విశ్వసిస్తున్నారు. నరేందర్ రెడ్డి 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకే అంకితమై పనిచేస్తున్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా పార్టీ పట్ల ఆయన చూపిన విధేయత, నిబద్ధత ఆయనను క్రమంగా ముందు వరుసలో నిలబెట్టాయి. వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ సిద్ధాంతాలకు ప్రాధాన్యం ఇచ్చే నేతగా ఆయన పేరు వినిపిస్తుంది. 2లో







## వనం వీడి జనంలోకి



- లొంగుబాటుపై భిన్నాభిప్రాయాలు
- పార్టీ ఆదేశాలను బేకారతు చేస్తూ ఆయుధాలతో లొంగుబాటు
- వందలకు పైగా కేసులు.. 6 కోట్ల రివార్డు..
- ఎన్నో రాష్ట్రాల పోలీసులకు మోస్ట్ వాంటెడ్...
- 60 మంది సహచరులతో కలిసి లొంగిపోయిన.. మావోయిస్టు పార్టీ అత్యంత కీలక నేత..
- మల్లోజుల వేణుగోపాల్ రావు..

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

2లో

## భార్య చేతిలో భర్త హత్య

- అక్రమ సంబంధం కోసం దారుణం
- హత్య కేసులో ఆరుగురు అరెస్ట్
- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ వెల్లడి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో




## సంస్థాగత ఎన్నికల్లో నూతన ఒరవడికి నాంది




- పార్టీ కోసం పాటుపడే వారికి నామినేటెడ్ పదవులు
- ఏఐసీసీ పరిశీలకులు మన్నే శ్రీనివాస్

8లో

సూర్య, హుజురాబాద్

## అంజన్న దర్శనంకు వచ్చి అనంత లోకాలకు..



- కొండగట్టులో కరెంట్ షాక్ తో భక్తురాలు మృతి
- విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో వానరం ఓ వ్యక్తి మృతి

సూర్య మల్యాల:

2లో

## మెటా ఫండ్ పేరుతో ఆన్‌లైన్ కాయిన్ మోసం

- కింగ్‌పిన్ వరాల లోకేశ్వర్‌రావు అరెస్ట్
- రూ. 25 నుంచి 30 కోట్లు మోసం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

8లో

# డిసిసి పీఠం రేసులో కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా**

**- పదేళ్ల నగర కాంగ్రెస్ అనుభవం**

గత పది సంవత్సరాలుగా నగర కాంగ్రెస్ అధ్యక్షునిగా పని చేసిన ఆయన, కరీంనగర్ నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రజా సమస్యలపై పోరాటాలు నడిపారు. పార్టీ కార్యకర్తల మధ్య ఏకతా, క్రమశిక్షణను తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు.

**- సమస్యలపై అవగాహన - ప్రజానికం దగ్గర సంబంధం**

నరేందర్ రెడ్డి స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన నేతగా గుర్తింపు పొందారు.



మున్సిపల్ అభివృద్ధి, ప్రజా సదుపాయాలు, నగర పౌరసమస్యలపై నిరంతరం స్వరం వినిపించారు. ఈ కారణంగానే ఆయనకు కింది స్థాయి కార్యకర్తల నుండి విశ్వాసం పెరిగిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.





**- అధిష్ఠానం దృష్టిలో కోమటిరెడ్డి..???**

కాంగ్రెస్ అధిష్ఠానం ఈసారి జిల్లా స్థాయి సంస్థల్లో క్రమశిక్షణ, సీనియారిటీ, సేవలకు ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నది. ఈ నేపథ్యంలో నరేందర్ రెడ్డి పేరు ప్రధాన పోటీలో ఉందని సమాచారం.పార్టీ వర్గాలు చెబుతున్నదేమిటంటే %-% "సుదీర్ఘ సేవ, స్థానిక అనుభవం, సమన్వయం కలిగిన వ్యక్తి డిసిసీ పీఠాన్ని చేపట్టాలి" అనే భావన అధిష్ఠానంలో బలంగా ఉంది.

**- అమాత్య నేతల అండదండలు**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు, సీనియర్ కాంగ్రెస్ నాయకుల మద్దతు కూడా నరేందర్ రెడ్డికి ఉండడం ఆయనకు మరో బలం. ఈ మద్దతు ఆయనను ముందువరుసలో నిలబెట్టిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**- పార్టీ సేవకు ఫలితం సమీపంలోనా?**

సుదీర్ఘ సేవ, ప్రజా సంబంధాలు, పార్టీ పట్ల నిబద్ధత ు ఈ మూడు అంశాలు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని డిసిసీ అధ్యక్ష పీఠానికి అర్హుడిగా నిలబెడుతున్నాయి.అధిష్ఠానం నిర్ణయం ఇంకా వెలువడకపోయినా, అన్ని సూచనలు ఆయన వైపు మళ్లుతున్నాయన్న అభిప్రాయం తన అనుచరులలో బలంగా వినిపిస్తోంది.

# అంజన్న దర్శనంకు వచ్చి అనంత లోకాలకు..

**సూర్య మల్యాల:**



మల్యాల మండలం కొండగట్టు లో విద్యుత్ షాక్ తో ఓ భక్తురాలు మృతి చెందింది. వివరాలలోకి వెళితే గోదావరిఖనికి చెందిన వేనుగటి రాజేశ్వరి 84 అనే వృద్ధురాలు అంజన్న దర్శనం కోసం కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఆలయానికి వచ్చింది. ఈ క్రమంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెనగంటి రాజేశ్వరి వెనగంటి సరిత కొండగట్టు గుట్ట పైన ఉన్న కోనేరు పక్కనే ఉన్న టాయిలెట్స్ దగ్గరికి వెళ్లి పక్కనే ఉన్న గోడను ఆనుకొని ఉన్న ఇనుప జాలిని ముట్టుకున్నారు. ఈ క్రమంలో ఒక్కసారితో రాజేశ్వరి సరితలకువిద్యుత్ షాక్ తగిలింది. రాజేశ్వరి అక్కడే వెంటనే పడిపోగా సరిత కొద్దిగా షాక్కు గురి కాగా సరిత భర్త సత్యనారాయణ తన కారులో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజేశ్వరిని పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందిందని ధ్రువీకరించారు. తన తల్లి కొండగట్టు ఆలయ ఈవో నిర్లక్ష్య వైఖరి వల్ల మృతి చెందిందని సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. ఈ ఘటనే కాకుండా బుధవారం ఇదే ప్రాంతంలో ఓ వానరం తిరిగే క్రమంలో విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు భక్తులు తెలిపారు.

# భార్య చేతిలో భర్త హత్య

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరంలోని సప్తగిరి కాలనీలో చోటుచేసుకున్న అనుమానాస్పద మరణం కేసు హత్యగా మారింది. భర్తను కుట్ర పన్ని చంపిన భార్యతో పాటు మరో ఐదుగురిని కరీంనగర్ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ వెల్లడించిన వివరాల ప్రకారం మృతుడు కత్తి సురేష్ (36) ప్రైవేట్ డ్రైవర్ కాగా, అతని భార్య కత్తి మౌనిక (29) (ఏ1) అక్రమ సంబంధం కారణంగా భర్తను చంపేందుకు కుట్ర పన్నిందని దర్యాప్తులో బయటపడింది. వీరిద్దరూ 2015లో ప్రేమవివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.కానీ గత సంవత్సరం నుంచి మౌనిక సెక్స్ వర్క్‌లోకి వెళ్లింది. ఈ క్రమంలో దొమ్మాటి అజయ్ (ఏ4) అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి అక్రమ సంబంధం కొనసాగించింది. సురేష్ తరచూ డబ్బు కోసం భార్యను వేధించడంతో, అజయ్ సూచన మేరకు అతడిని అంతమొందించాలని నిర్ణయించింది.ఈ విషయం మౌనిక తన స్నేహితురాలు అరిగే శ్రీజ (ఏ2)కు చెప్పగా, ఆమె పోతు శివకృష్ణ (ఏ3) నల్ల సంధ్య అలియాస్ వేముల రాధ (ఏ5)లను పరిచయం చేసింది. వీరంతా కలిసి హత్య ప్రణాళిక రూపొందించారు.మొదటి ప్రయత్నంలో 15 వయాగ్రా మాత్రలను భర్త కూరలో కలిపి ఇవ్వగా, వాసనతో అనుమానం వచ్చిన సురేష్ తినకుండా వదిలేశాడు.రెండో ప్రయత్నంలో బీపీ మాత్రలు (టెల్మికిండ్-%ు%80), నిద్ర మాత్రలు (ట్రైకా) ఉపయోగించి పానీయంలో కలిపింది.సెప్టెంబర్ 17 రాత్రి సురేష్ మద్యం సేవిస్తున్న సమయంలో మాత్రలు కలిపిన పానీయం తాగించడంతో అతడు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు.ఆ సమయంలో మౌనిక చీరతో కిటికీ గ్రిల్‌కు కట్టి, భర్త మెడకు చుట్టి లాగి ఉరేసి చంపేసింది.అనంతరం, అత్తమామలకు ఫోన్ చేసి లైంగిక చర్య సమయంలో భర్త స్పృహ కోల్పోయాడని చెప్పి తప్పుదోవ పట్టించింది.కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా వైద్యులు సురేష్ అప్పటికే మరణించాడని తెలిపారు. ప్రారంభంలో అనుమానాస్పద మరణంగా నమోదు చేసిన పోలీసులు, కాల్ డేటా రికార్డులు, మొబైల్ ఫోన్ సమాచారం, శాస్త్రీయ ఆధారాల ఆధారంగా దర్యాప్తు చేపట్టి హత్య కుట్రను బయటపెట్టారు.నిందితుల నుంచి మొబైల్ ఫోన్లు, నిద్ర మాత్రలు, బీపీ మాత్రలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఏ1 కత్తి మౌనిక(29)భార్య, హత్య ప్రధాన నిందితురాలు, ఏ2 అరిగే శ్రీజ(32)కుట్రలో భాగస్వామి, ఏ3 పోతు శివకృష్ణ(27)హత్య పద్ధతి సూచించిన వ్యక్తి,ఏ4దొమ్మాటి అజయ్ (28)మౌనిక అక్రమసంబంధం, ప్రేరేపకుడు,ఏ5నల్ల సంధ్య అలియాస్ వేముల రాధ(39)మాత్రలు అందజేసినదిఏ6నల్ల దేవదాస్(49)మాత్రలు అందించిన సంధ్య భర్త ఆరుగురినీ అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్‌స్పెక్టర్ సృజన్ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు బృందం ఈ కేసును ఛేదించింది. వారి కృషిని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ ప్రశంసించారు.




# వనం వీడి జనంలోకి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నాలుగు దశాబ్దాలుగా విప్లవోద్యమంలో పనిచేస్తూ అంచలంచెలుగా మావోయిస్టు పార్టీ అగ్రనేతగా ఎదిగాడు... ఎన్నో రాష్ట్రాల పోలీసులకు 40 సంవత్సరాలలో చుక్కలు చూపించాడు. వందకు పైగా కేసులు.. 6 కోట్లకు పైగా రివార్డు.. పోలీసుల హిట్ లిస్టులో మొదటి వరుసలో ఉన్న అగ్రనేత... ఆయనే మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్, అలియాస్ భూపతి ఎట్టకేలకు లొంగిపోయారు. దశాబ్దాలుగా పార్టీలో పని చేస్తూ కేంద్ర కమిటీలో కీలకంగా ఉన్న సీనియర్ నేత వేణుగోపాలరావు బుధవారం గడ్చిరోలి జిల్లాలో 60 మంది నక్సల్స్ తో కలిసి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో అధికారికంగా లొంగిపోయారు. సాయుధ పోరాటంలో పాల్గొన్న అతని తండ్రి వెంకటయ్య నుండి స్ఫూర్తి పొంది తన అన్న మల్లోజుల కోటేశ్వరరావు (కిషన్ జి) పిలుపుమేరకు ఉద్యమంలోకి ప్రవేశించారు..

**- అత్యంత కీలక నేతగా..**

తన అన్న పిలుపుమేరకు, తాను ఎంచుకున్న సిద్ధాంతం కోసం వేణుగోపాలరావు 1981లో అడవి బాట పట్టారు. మొదటగా ఏటూరు నాగారం దళ సభ్యుడిగా ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనంతరం 1982లో మహాదేవపూర్ పోలీసులు వేణుగోపాల్ ను అరెస్టు చేయగా 1983లో విడుదల అయ్యారు. ఆ తరువాత తిరిగి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. 1993లో డీకే ఎస్ ఆర్ సి సెక్రెటరీగా, 1995లో కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2007లో పొలిట్ బ్యూరో మెంబర్ గా ఎన్నికై పార్టీలో దాదాపుగా రెండవ స్థానంలో ఉన్న అగ్రనేతగా ఎదిగి కీలకంగా మారారు. ఆయన సోదరుడైన మల్లోజుల కిషన్ జీ కూడా మావోయిస్టు పార్టీలో అగ్రనేతగా కొనసాగారు. 24 నవంబర్ 2011 న పశ్చిమబెంగాల్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో మల్లోజుల కిషన్ జీ (కోటేశ్వర్ రావు) ప్రాణాలు కోల్పోయారు.

**- వనం వీడి జనంలోకి 60 మంది....**

మావోయిస్టు పార్టీ లో అత్యంత ప్రభావవంతమైన వ్యూహకర్తల్లో ఒకరిగా ఉన్న మల్లోజుల వేణుగోపాల్ రావు తనతోపాటు 60 మంది సహచరులను కలుపుకొని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ముందు బుధవారం లొంగిపోయారు. 45 సంవత్సరాల ఉద్యమ ప్రస్తానానికి ముగింపు పలుకుతూ తన ఏకే 47 ఆయుధాన్ని మహారాష్ట్ర సీఎంకు అప్పగించి లొంగిపోయారు. తనతోపాటు లొంగిపోయిన 60 మంది మావోయిస్టులు కూడా తమ వద్ద ఉన్న 54 ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మల్లోజుల వేణుగోపాల్ పై ఉన్న ఆరు కోట్ల రివార్డును ముఖ్యమంత్రి ఆయనకు అందజేశారు.మిగి లిన మావోయిస్టులు కూడా తమపై ఉన్న రివార్డులు తీసుకొని జనజీవన స్రవంతిలో కలిసిపోయారు.

**- పార్టీకి అతిపెద్ద ఎదురుదెబ్బ..**

మావోయిస్టు పార్టీ అగ్రనేత తో పాటు 60 మంది మావోయిస్టులు లొంగిపోవడం ఆ పార్టీకి పెద్దదెబ్బగా పలువురు భావిస్తున్నారు. దండకారణ్యంలోని మరికొంతమంది అగ్ర నేతలు సైతం లొంగిపోయే దిశగా చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తుంది.ఒకపక్క ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్లను ఏరి వేస్తుంది.వరుస ఎన్ కౌంటర్లలో కీలక నేతలు చనిపోవటంతో పాటు వరుసగా లొంగుబాటులు జరుగుతున్న నేపథ్యంలో మావోయిస్టు ఉద్యమం పూర్తిగా బలహీన పడుతుందని ప్రచారం సాగుతుంది.

**- లొంగుబాటుపై భిన్న వాదనలు..**

ఇటీవల మల్లోజుల విడుదల చేసిన లేఖలో ఆయుధాలు వీడి.. శాంతి చర్చలకు వెళ్లాలంటూ కీలక విషయాలను ప్రస్తావించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాను ఇకపై సాయుధ పోరాటాన్ని కొనసాగించలేనని తన సహచరులకు లేఖలో



చెప్పారు. పార్టీ చేసిన తప్పులకు, ఉద్యమాన్ని కాపాడలేక పోయినందుకు తనను క్షమించాలంటూ ప్రస్తావించారు. ఈ పరిస్థితులలో సరైన నిర్ణయం కాకపోవచ్చు కానీ వందల మంది మావోయిస్టులను కోల్పోతున్న తీరు తప్పనిసరి చేశాయి అంటూ ఆ లేఖలో ప్రస్తావించారు. మల్లోజుల విడుదల చేసిన ఈ లేఖను మావోయిస్టు పార్టీ తీవ్రంగా ఖండించింది. వేణుగోపాల్ ను ద్రోహిగా పేర్కొంటూ తన వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే పార్టీకి అప్పగించాలని కేంద్ర కమిటీ ఆదేశించింది. లొంగిపోవాలనుకుంటే అతని వద్ద, అతని అనుచరులు ఉన్న ఆయుధాలను అప్పగించాలని లేదంటే పీపుల్స్ గొరిల్లా ఆర్మీ స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించింది.

**- 23 ఏళ్ల తర్వాత మళ్ళీ అదే తరహాలో...**

2002లో 46 మంది జనశక్తి పార్టీలో పనిచేసే నక్సల్స్ సిపిఐ (ఎంఎల్) జనశక్తి కరీంనగర్ జిల్లా కార్యదర్శి సాయిలు అలియాజ్ రణధీర్ తో కలిసి ఆయుధాలతో సహా అప్పటి సీఎం చంద్రబాబు సమక్షంలో లొంగిపోయారు.మళ్ళీ 23 ఏళ్ల తర్వాత అదే తరహాలో ఘటన బుధవారం మహారాష్ట్రలో చోటుచేసుకుంది. మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వేణుగోపాల్ తో పాటు 60 మంది కలిసి మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్ ఎదుట ఆయుధాలతో లొంగిపోయారు. అయితే ఆ ఇద్దరు అగ్ర నేతలు కూడా ఉమ్మడి జిల్లా వ్యక్తులు కావడంతో జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. అప్పటి జనశక్తి కార్యదర్శి రణధీర్ వేములవాడ ప్రాంతానికి చెందిన వ్యక్తి కాగా, మహారాష్ట్రలో లొంగిపోయిన మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు పెద్దపెల్లి జిల్లా కేంద్రానికి చెందిన వ్యక్తి.







నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 17 అక్టోబర్ 2025 3


# మూల మలుపులు... మృత్యు మార్గాలు...!

**- రోడ్డు కిరువైపులా ముళ్ళపొదలు - ఎక్కడ కనిపించని హెచ్చరిక బోర్డులు**

**- అజాగ్రత్తగా వాహనం నడిపితే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం**

**సూర్య గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో పలు గ్రామాలలో మూలమలుపులు మృత్యు మార్గాలుగా తయారయ్యాయి. ముందు నుండి వచ్చే వాహనాలు కనిపించక కొంచెం అజాగ్రత్తగా వాహనం నడిపిన ప్రాణాలు కోల్పోయే పరిస్థితి నెలకొంది. ప్రధానంగా మండల కేంద్రం నుండి నర్మాలకు వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా ముళ్ల పొదలు పిచ్చి మొక్కలు చెట్లు ఏపుగా పెరిగాయి. దీంతో మూలమలుపుల వద్ద వచ్చి పోయే వాహనదారులకు ఏమి కనబడక ప్రమాదాలు జరుగుతున్నాయి. గంభీరావుపేట నుండి నర్మాల వరకు, లింగన్నపేట నుండి నర్మాల మీదుగా మాచారెడ్డి చౌరస్తా వెళ్లే దారిలో ఎక్కడ కూడా మూలమలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు అమర్చలేదు. దింతో హెచ్చరిక బోర్డులు అమర్చడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో ఏదో ఒకచోట ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అనేకమంది గాయాల పాలైన సంఘటనలు కోకొల్లలు.

**- ఉన్నా ముళ్ల పొదల్లోనే...**

ఎక్కడైనా హెచ్చరిక బోర్డులు ఉన్న ముళ్లపొదల్లోనే వాహనదారులకు కనబడకుండా



ఉన్నాయి. ఆర్ అండ్ బి అధికారులు వాటిని కన్నెత్తే చూడకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**- నర్మాల మీదుగా రాకపోకలు**

గంభీరావుపేట -లింగన్నపేట గ్రామాల మధ్యలో మానేరు వాగు పై మట్టి రోడ్డు కొట్టుకుపోవడంతో గంభీరావుపేట నుండి నర్మాల మీదుగా సిద్దిపేట కామారెడ్డి రాకపోకలు కొనసాగుతున్నాయి. బస్సులు, లారీలు ఇతర వాహనాలు భారీ సంఖ్యలో వాహనాలు వెళ్తుండడంతో నర్మాలకు వెళ్లేదారిలో మూల మలుపులున్నచోట, రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు పిచ్చి మొక్కలు తొలగించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.





**- హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి**

**కోడె రమేష్, బీజేపీ మండల అధ్యక్షుడు, గంభీరావుపేట**



మండలంలో పలు గ్రామాలను కలుపుతూ ఉన్న రోడ్ల మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతు న్నారు. అధికారులు స్పందించి మూల మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, రోడ్డు కిరువైపుల పెరిగిన ముల్ల పోదలు పిచ్చి మొక్కలను తొలగించి మూలమలుపుల వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.

**- ముళ్ళ పొదలు తొలగించాలి**

**దాసరి చెంద్రం, వాహనదారుడు, నర్మాల**



నర్మాల నుండి గంభీరావుపేట వెళ్లే దారిలో మూలమలుపులు ఎక్కువగా ఉన్నాయి. మూల మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఉన్న అవి కనబడకుండా ముళ్ళ పొదలు కమ్ముకున్నాయి. ముందు నుండి వచ్చే వాహనం కనబడకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.

# రేపాకలో ఉచిత నేత్ర వైద్య శిభిరం

**- 130 మందికి ఉచిత నేత్ర పరీక్షలు, 30 మందిని కంటి ఆపరేషన్‌కు ఎంపిక**

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని రేపాక గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిభిరం జరిగింది. గురువారం రేపాక గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ వారు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. రేపాక చుట్టు ప్రక్కల గ్రామాలు సోమారంపేట, కిష్టాపూర్, ఆరెపల్లె, గుండారం, తాళ్ళల్లపల్లె, కళ్లెపెల్లి గ్రామాలకు చెందిన 130 మందికి నేత్ర వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, 30 మందిని కంటి ఆపరేషన్ కొరకు గుర్తించారు. కంటి ఆపరేషన్ కొరకు గుర్తించిన వారిలో 14 మందిని ఇదే రోజు ఉచిత కంటి ఆపరేషన్ కై ఉచిత వాహనంలో రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించడం జరిగింది. ఈ సందర్బంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ సభ్యులు మాట్లాడుతూ సమాజ సేవే లక్ష్యంగా ప్రతి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. తినడానికి తిండిలేని పేద వారికి ఆహారం, బట్టలు అందించడం, వృద్దులకు చేతికర్రలు అందించడం వంటి సేవా కార్యాక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కంటి చూపు పోయిన వారికి కంటి చూపు తిరిగి తెప్పించాలనే ఉద్దేశ్యంతో నేడు ఈ ఉచిత నేత్ర వైద్య శిభిరం నిర్వహించడం జరిగిందని, మంచి స్పందన వచ్చిందని వారు సంతోషం వ్యక్తంజేశారు. మానవ సేవే మాధవ సేవ అనే విధానంతో సేవా కాసర్యక్రమాలను నిస్వార్ధ చింతనతో పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ ఎఫ్‌డబ్ల్యూ బి. సరళ, ఆర్ సి సంపత్ కుమారి, అధ్యక్షులు పాత కిరణ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు మారం ప్రశాంత్, కార్యదర్శి రొండ్ల ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి టి. నాగశేషు, సభ్యులు మంద విష్ణు వర్ధన్ రెడ్డి, ఒంటెల సత్యలక్ష్మి,, ఒంటెల రాఘవేందర్ రెడ్డి, కామిరెడ్డి సదాశివ రెడ్డి, గన్ను రాజిరెడ్డి ఉమ్మెంతల శ్రీనివాస్ రెడ్డి, రేకుర్తి నేత్ర వైద్యాశాల కంటి వైద్య నిపుణులు చింతల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత...

**సూర్య గంభీరావుపేట**

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను గంభీరావుపేట ఎస్సై అనిల్ కుమార్ పట్టుకున్నారు. గురువారం గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన పాథెం చెందు, పాథెం నందు అను వ్యక్తులు మల్లారెడ్డిపేట వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు



లేకుండా దొంగతనంగా ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎలాంటి పత్రాలు లేకపోవ డంతో పోలీసులు కేసు నమోదు చేసి ఇద్దరినీ రిమాండ్‌కు తరలించామని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**- కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అదనపు కలెక్టర్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్, పెద్దబోనాల, సర్దాపూర్‌లోని ఏఎంసీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు ఈసారి ముందుగానే పీఏసీఎస్, ఐకేపీ, డీసీఎంఎస్, మెప్మా ఆద్వర్యంలో మొత్తం 231 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు 2389, కామన్ రకానికి 2369 రూపాయల మద్దతు ధర నిర్ణయించిదని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని తెలిపారు. జిల్లాలోని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తరలింపుకు ట్రాక్టర్లకు అనుమతివ్వాలని వినతి

**సూర్య గంభీరావుపేట**



కొనుగోలు కేంద్రాల నుండి వరి ధాన్యం తరలింపుకు ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వాలని తహసిల్దార్ మారుతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరి శెట్టి విజయలకు శ్రీరామ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు గంట శ్రీనివాస్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని వారు వివరించారు.

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

**- 9 గ్రామాలలో ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**- మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ**

**సూర్య గంభీరావుపేట**



ప్రభుత్వం రైతుల కొరకు ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు వినియో గించుకోవాలని గంభీరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కోమిరి శెట్టి విజయ కోరారు. గురువారం సముద్రాలింగాపూర్, గజ సింగవరం, గోరంటల,మల్లుపల్లి, జగదాంబ తండా, దమ్మన్నపేట్, గంభీరావుపేట, నర్మాల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ మారుతి రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఆమె ప్రారంభించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని



పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని రైతులెవ్వరు ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఏడబోయిన ప్రభాకర్, కోటలింగం, గెరిగంటి రాజ నర్సులతో పాటు పలువురు నాయకులు, ఐకెపి సీఏలు మహిళా సంఘాల అధ్యక్షురాల్లు తదితరులు పాల్గొన్నారు.

## వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రణాళికలు సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయములో వానాకాలం & యాసంగి 2024-2025 సిఎంఆర్ చెల్లింపుల పై ప్రస్తుతం వానాకాలం 2025-26 యొక్క వరిధాన్యం కొనుగోలు విషయములో రా,బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2025-26 సీజన్‌లో 666500 మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు కొరకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ వానాకాలం సీజన్ లో వరి ధరలు గ్రేడ్ ఏ- 2389, కామన్ ధరలు 2369 కలవన్నారు. ఈ వానాకాలం లో 92 బాయిల్డ్ మిల్లులు పాల్గొంటున్నందున ప్రతి ఒక్క రైస్ మిల్లు వారు తప్పనిసరిగా 100% బ్యాంకు గ్యారెంటి సమర్పించాలి, రైస్ మిల్లులో 50-60 హమలిలను సమకుర్చుకోవలన్నారు. ఎప్పటికప్పుడు మిల్లుకు వచ్చిన లారిని త్వరితగతిన దిగుమతి చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలతో లేకపోతే సంబంధిత పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారము ఇవ్వవలసినదిగా తెలిపారు. ఈ సమావేశములో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా మేనేజర్ పౌరసరఫరా సంస్థ జితేంద్ర ప్రసాద్, జిల్లా రా, బాయిల్డ్ రైస్ మిల్లర్ అసోసియేషన్, ఇతర రైస్ మిల్లర్లు, పౌరసరఫరా సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వరి ధాన్యం కొనుగోలు చేయాలి

**- జగిత్యాల జిల్లా డిఆర్‌డిఓ రఘువరన్**

**సూర్య పెగడపల్లి**



ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, మద్దతు ధరపై వరి పంటను కొనుగోలు చేయాలని జగిత్యాల జిల్లా డిఆర్‌డిఓ రఘువరన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం ఖరీఫ్ సీజన్లో పెగడపల్లి, మల్యాల, గొల్లపల్లి మండలాల ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్‌డిఓ రఘువరన్ మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్- 2025 సీజన్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 నుంచి 72 గంటల్లో చెల్లింపులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల గల వరి పంటను మాత్రమే కొనుగోలు చేయాలని కేంద్రాల ఇన్చార్జిలకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్ని బ్యాగులు, టర్పా పాలిన్, తేమయంత్రాలు, మొదలగునవి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా మౌలిక వసతులు కల్పిస్తూ, వరి దాన్యం కొనుగోలు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి సునీత, ఏఎంసీ చైర్మన్ రాములు గౌడ్, ఏపీఎంలు అంబాల రవివర్మ, దేవరాజం, త్రివేణి సీసీలు స్వామి, తిరుపతి, శశి కుమార్ పాల్గొన్నారు.

## బిసిల హక్కుల సాధనకై రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయండి

**- బిసి యువజన సంఘం - తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ**

**సూర్య, కోరుట్ల**



కోరుట్ల పట్టణములోని గాంధీరోడ్‌లో నున్న ఎస్ ఎస్ కే (ఖత్రి) భవన్‌లో బిసి సంఘ నాయకుల సమావేశం గురువారం రోజు బిసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గోపికృష్ణ మాట్లాడుతూ ఈ నెల 18 శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర బంద్‌ను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. బిసిలకి దక్కాల్సిన వాటా బిసిలకి అందజేయాలని,పట్టణము పరిసర గ్రామ ప్రజలు బిసి విద్యార్థి,యువజన,సంక్షేమ సంఘం సభ్యులు అందరు బంద్‌లో పాల్గొని బిసి రిజర్వేషన్‌లను అందిపుచ్చుకోవాలని పట్టణములోని వ్యాపార, వాణిజ్య సంస్థలు,విద్యా సంస్థలు,బస్‌లు,బ్యాంకులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలని కోరారు. బిసి బలమైన రాజకీయ శక్తిగా ఎదగాలని బిసి అందరు సంఘటితంగా ఉండి బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఇట్టి సమావేశంలో చెన్న విశ్వనాథం,చింత భూమేశ్వర్, విజయ,మమత, సుతారి రాములు,రాజేశం,నల్ల వెంకటేశ్వర్,గట్ల నరేష్, కె. రాజేశం,ఎన్ గంగాధర్, బాలే అజయ్,బిసి కుల సంఘాలు,బిసి జెఏసి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాంపస్ ఈకో బజార్ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల అర్బన్**



భారత ప్రభుత్వ పర్యావరణ అటవీ వాతావరణ మార్పుల శాఖ సూచనల ప్రకారం, నేషనల్ గ్రీన్ కార్పొరేషన్ తెలంగాణ వారి సహకారంతో జగిత్యాలలోని రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాల క్యాంపస్ ఈకో బజార్ కార్యక్రమాన్ని శుక్రవారం రోజున నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి గోడపత్రికను కళాశాల ఆవరణలో గురువారం ఆవిష్కరించినారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సి పాల్ కొక్కుల రాజేందర్ సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ యాద రామ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులలో పర్యావరణ విద్య అవగాహనకై, వివిధ పర్యావ రణహిత వస్తువుల కార్యశాల, తయారీ, ప్రదర్శన అమ్మకం కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు తెలిపినారు. దీని ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, వ్యాపార నైపు ణ్యాలు,సమాచార నైపుణ్యాలు పెంపొందించవచ్చని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లాలోని అన్ని కళాశాల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపినారు. మరిన్ని వివరాలకై 85018 64446 నంబర్ ద్వారా సంప్రదించగలరని కోరారు.

## అక్టోబర్18న తెలంగాణరాష్ట్ర వ్యాప్త బంద్

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మసిపట్ల లక్ష్మీ నారాయణ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఈనెల 18న జరగబోయే బి.సి బంద్ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారా యణ ప్రకటనలో తెలిపారు. బీ.సీ కులాల విద్యావంతులు ప్రతి మండల కేంద్రంలో బంద్ జరిగే విధంగా చూడాలని కోరారు. మన బీసీల హక్కులు సాధించుకోవడానికి ముందుకు రండి అంటూ బిసి బందుకు ప్రజలందరూ సహకరించాలని అన్ని బీసీకుల సంఘాల జనం కదలిరండి అనే నినాదంతో, బీ.సి కులాల విద్యావంతులారా కలిసి పోరాడుదాం అంటూ విద్యా, ఉద్యోగాల్లో, ప్రమోషన్లలో, స్థానికసంస్థల్లో, చట్టసభల్లో రిజర్వేషన్లు సాధించుకుందామని, మనం చేపట్ట పోయే బంద్ ప్రభుత్వం దిగివచ్చి మనకు న్యాయం జరిగేంతవరకు పోరాటం ఆగేది లేదని తెలిపారు.

## ట్రాఫిక్ రూల్స్ సైబర్ క్రైమ్స్‌పై విద్యార్థులకు అవగాహన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు 18 సంవత్సరాలు దాటిన తరువాత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని అదేవిధంగా హెల్మెట్ ధరించాలని అన్నారు. కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని ట్రాఫిక్ సిగ్నల్స్‌పై అవగాహన కల్పించారు. అదేవిధంగా టౌన్ ఎస్ఐ రవి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ నుండి నుండి వచ్చిన లింకులు ఓపెన్ చేయవద్దని విద్యార్థులు ఫోటోలు స్టేటస్‌లో గాని ఇంస్టాగ్రామ్‌లో గాని పోస్ట్ చేయకూడదని పోస్ట్ చేసిన పక్షంలో ఏఐ ద్వారా మార్ఫింగ్ చేసి బ్లాక్మెయిల్ చేసే అవకాశం ఉన్నందున ఫోటోలు పోస్ట్ చేయొద్దని వారన్నార్ను. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్, పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్లో రోగి మృతిపై విచారణ

**సూర్య జగిత్యాల టౌన్**



రాయికల్ పట్టణానికి చెందిన బైరి లక్ష్మణ్ అనే వ్యక్తి ఆగస్టు 23వ తేదీన జగిత్యాలలోని సిగ్మా హాస్పిటల్ లో హృదయ సంబంధ వ్యాధితో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీనికి సంబంధించి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాసును ఎంక్వైరీ ఆఫీసర్‌గా నియమించగా, గురువారం స్థానిక మోతే వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విచారణ చేపట్టారు. ఈ విచారణ సందర్భంగా ఆరోగ్య శ్రీ తరపున డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, సిగ్మా హాస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది హాజరయ్యారు. కార్డియాలజీ నిపుణులు అనివార్య కారణాలవల్ల విచారణకు హాజరు కాలేదని తెలిపారు. వారిని విచారించి నివేదికను జిల్లా వైద్యాధికారికి సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ సురేష్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహకారం


**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ముత్యాల రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. కాగా అతని కుటుంబానికి కొత్తపేట గ్రామ యూత్ సభ్యులు,గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు అందరు కలిసి రూ.24100 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా అందించడం జరిగింది. ఆపదలో కుటుంబానికి అండగా నిలిచిన అందరికీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి జగిత్యాల పట్టణ ఉపాధ్యక్షులుగా కొప్పు భాస్కర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణ బిజెపి ఉపాధ్యక్షునిగా కొప్పు భాస్కర్ ను నియమిస్తూ పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అధ్యక్షుడు రాచ కొండ యాదగిరిబాబు ఆదేశాల మేరకు చేపట్టిన ఈ నియామకం తక్షణం అమలులోకి వస్తుందని వివరించారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 17 అక్టోబర్ 2025 5


# ప్రభుత్వాసుపత్రిలో కార్పొరేట్ తరహా వైద్య సేవలు

## - వైద్య సేవలు అందించడంలో.. - రాష్ట్రంలోనే మొదటి స్థానంలో.. - పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రి...
## - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ తరహాలో పేదలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. గురువారం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు ఒక్కో రకం రంగులతో వాడే బెడ్ షీట్ల వినియోగాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు ఒక్కో రకం రంగులతో బెడ్ షీట్‌లను వినియోగించడం రాష్ట్రంలోనే తొలిసారి పెద్దపెల్లి ఆసుపత్రిలో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అత్యున్నత



వైద్య పరికరాలతో నాణ్యమైన వైద్యం అందిస్తుండడంతో గతంలో కన్నా పెద్దపెల్లి ఆసుపత్రిలో ఓపి గణనీయంగా పెరిగిందని అన్నారు. సెప్టెంబర్ నెలలో 250 మంది గర్భిణీ స్త్రీలకు ప్రసూతి సేవలు అందించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఆర్థో, దంత, కంటి శస్త్ర చికిత్సలను సైతం విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 50 పడకల నుండి 100 పడకలకు పెంచుకొని నూతన భవన నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో 20 కోట్లతో అత్యాధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. అనంతరం ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్, వైద్య అధికారులు, డాక్టర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను పూర్తి చేయడంపై అధికారులు దృష్టి సారించాలి

## - జాతీయరహదారి పెండింగ్ భూసేకరణ సమస్యలను అక్టోబర్ 24 లోపు పరిష్కరించాలి
## - మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష

**సూర్య మంథని**

అభివృద్ధి పనులను పూర్తి చేయడంపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. మంథని కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉష ఇంటర్నేషనల్ లిమిటెడ్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో మహిళ కుట్టు మిషన్ శిక్షణ మరియు ఉత్పత్తి కేంద్రం కుట్టు సెంటర్‌ను కలెక్టర్ ప్రారంభించారు. మంథని పట్టణంలోని పురపాలక కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, సంగీత కళాశాల, డే కేర్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మంథని పట్టణంలో చేపట్టిన అంతర్గత సి.సి రోడ్లు, డ్రైయిన్లు, స్ట్రీట్ లైట్ ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులు వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. పాల కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన ఉష ఇంటర్నేషనల్ లిమిటెడ్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో మహిళ కుట్టు మిషన్ శిక్షణ, శిక్షణ కేంద్రం ద్వారా ప్రసక్తి మహిళా సంఘాల్లోని ఆసక్తి గల మహిళలకు కుట్టు మిషన్‌లో ఉచితంగా శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఏకరూప దుస్తులు ఆర్డర్ ను ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. టైలరింగ్‌లో మంచి ప్రావీణ్యం సంపాదిస్తే మహిళలు చాలా సంపాదించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. మంథని పట్టణ ప్రవేశ మార్గాల వద్ద ఆర్చ్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు. వయోవృద్ధులకు అనుకూలంగా ఉండే విధంగా డే కేర్ సెంటర్ ఏర్పాటు పనులను వారం రోజులలో పూర్తి చేయాలని, అక్కడ ఆధునిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్.హెచ్. 163జి మంచిర్యాల వరంగల్ నాలుగు లైన్ల గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి సంబంధించి మన జిల్లాలో భూ బదలాయింపు



చివరి దశకు చేరుకుందని కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణ పనులకు అక్కడక్కడ మిస్సింగ్ పరిహారం కోసం భూ సేకరణ బాదితులు పనులు అడ్డగిస్తున్నారని తెలుసుకున్న కలెక్టర్ పెండింగ్ మిస్సింగ్ స్ట్రక్చర్ పరిహారం సమస్యను అక్టోబర్ 24 లోపు పరిష్కరించాలని సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 30 లోపు మంథని, ముత్తారం, రామగిరి, మండలాల పరిధి లో జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించిన గ్రావెల్ పని పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత ఏజెన్సీలను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ. సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, పి.డి.ఎన్.హెచ్ కీర్తి భరద్వాజ, మెగా ఏజెన్సీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు నూతన ఆలోచనలను ఆచరణలో పెట్టాలి

## - ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025లో భాగంగా గత నెలలో కళాశాలలో ఇంటర్నల్ హ్యాకథాన్ జరిగింది. ఇట్టి హ్యాకథాన్ లో కళాశాలకు చెందిన 23 టీంల విద్యార్థులు తమ నూతన ఆలోచనలతో పాటు ఆవిష్కరణలను సంబంధిత పోర్టల్‌లో సమర్పించారు. షార్ట్ లిస్ట్ చేయగా 20 టీంలు ఎంపికై రెండవ స్థాయికి ఎంపికైనారు. ఎంపికైన 20 టీంల విద్యార్థులు తమ నూతన ఆలోచనలను పోర్టల్‌లో సమర్పిస్తారు. 20 టీంల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ సర్టిఫికెట్లను అందజేశారు. మొదటి స్థానాన్ని సురక్ష ప్రాజెక్టు, సైన్స్ విజన్‌కు ద్వితీయ స్థానం, టెక్సఫైర్స్‌కు మూడో స్థానం దక్కిందని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ నూతన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని ప్రిన్స్‌పాల్ సూచించారు. మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్‌తో కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్, కో-ఆర్డినేటర్ అజ్మీర నరహరి, విభాగాల ఇంచార్జులు కె.శ్రీనివాస్ రావు, నవ్య, స్నేహ, శివరామకృష్ణ, రవికాంత్, పరిపాలనాధికారి సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం కృషి చేయాలి

## - ఎస్ఐ నరేష్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్దపల్లి పట్టణ రెండవ ఎస్సై నరేష్ తెలిపారు. పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో గురువారం నషాముక్త భారత అభియాన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్స్ చిత్రలేఖన పోటీలలో విజేతలకు ఎస్ఐ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలో చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆదిశగా కృషి చేయాలని వివరించారు.కాలుష్యంతో చెట్లు అంతరించిపోతున్నట్టుగా మాదక ద్రవ్యాలకు బానిసై మనుషులపై డ్రగ్స్ ప్రభావాన్ని చూపెట్టేలా పిల్లలను వేసిన బొమ్మలను చూపిస్తూ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో ఎదగాలని, తల్లిదండ్రులకు, గురువులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని చదువుతోనే సమాజంలో పేరు, గుర్తింపులు వస్తాయని తెలపుతూ తన చిన్ననాడు పడిన కష్టాలను, చదివిన జ్ఞాపకాలను, తోడ్పాటు అందించిన తల్లిదండ్రులను, స్నేహితులను గుర్తుచేసుకున్నారు ఎస్ఐ నరేష్. అనంతరం చిత్రలేఖన పోటీల్లో మొదటి బహుమతి సాధించిన సాత్విక, రెండవ బహుమతి అక్షయ, మూడవ బహుమతి ఇందు లకు బహుమతులను అందించి అభినందిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మణిదీప్తితోపాటు ఉపాధ్యాయ సిబ్బంది,మహిళా సాధికారత సంస్థ జనరల్ స్పెషలిస్ట్ సుచరిత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి విలువిద్య పోటీలకు పలువురు ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమ దేవి స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్-పెద్దపల్లి ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-14, అండర్-17, అండర్-19 బాలబాలికల విలువిద్య ఎంపిక పోటీలను నిర్వహించారు. ఇందులో దాదాపుగా పెద్దపల్లి, కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల నాలుగు జిల్లాల నుంచి సుమారు 100 మంది బాల బాలికలు పాల్గొన్నారు.ఇండియన్, రికర్వ్, కాంపౌండ్ వివిధ విభాగాలలో భాగంగా పాల్గొనడం జరిగింది. ఇందులో ఎంపికైనటువంటి క్రీడాకారులను రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయి పోటీల్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా టీం నుండి పాల్గొంటారు. ఎంపిక పోటీలను జిల్లా విలువిద్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఎంపిక కాబడిన క్రీడాకారులు త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలను పాల్గొంటారని కనుకుంట్ల లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, లింగం శ్రీనివాస్, వెంకటేష్, శిరీష, సింగరేణి క్రీడాకారులు రవి, అఖిల్ మరియు సంతోష్, అభిషేక్ పాల్గొన్నారు.

# 18న రాష్ట్ర వ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలి

## - బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు సాకేత్

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 18వ తేదీన తలపెట్టిన రాష్ట్ర వ్యాప్తంగా బంద్ ను విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు ఇజ్జగిరి సాకేత్ పిలుపునిచ్చారు. రామగిరి మండలం సెంటనరీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 42 రిజర్వేషన్ సాధించుట కొరకు జాతీయ బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్తంగా బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంధవేణి గణేష్, వర్షిత్ పటేల్, బండారి అనిరుద్, సాయి, భవాని కృష్ణ, అశ్విత్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**సూర్య-మానకొండూర్**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మానకొండూర్ మండలం నిజాయితీగూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరగకూడదన్నారు. నిర్ణీత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టని వారి ఇళ్లను రద్దు చేసిన అర్హులైన ఇతరులకు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేదని ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు.



గ్రామ తాజా మాజీ సర్పంచ్ బోళ్ల మురళీధర్ నిజాయితీ గూడెం గ్రామానికి ప్రైమరీ పాఠశాల తో పాటు గ్రామంలోని మిగిలిన సిసి రోడ్లను మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. దానిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన నిజాయితీగూడెం గ్రామానికి చెందిన సామంతుల శ్రీనివాస్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలుగా తోడుంటామని ఎమ్మెల్యే వారికి భరోసానిస్తూ ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కుంభం చిరంజీవి, పార్టీ నాయకులు రామిడి తిరుమల్ రెడ్డి, సాయిరి దేవయ్య, కానిగంటి మల్లికార్జున్, గడ్డి ఐలయ్య, బొడిగ తిరుపతి, పనస సంపత్, గడ్డి సంపత్, గడ్డి అజిత్ కుమార్, కుంభం స్టాలిన్, గొల్లెన కొమురయ్య, బుర్ర చంద్రాకర్, కనకం కుమార్, గుజ్జ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# "చేతి" మాయాజాలం...

## - అటకెక్కిన అధికారుల పి.ఆర్.పి ఫైల్...? - దసరా పోయిందోచ్...దీపావళి వచ్చిందోచ్

## - అధికారులకు ఎదురుచూపులే...దిక్కా...?

**సూర్య, సెంటినరీ కాలనీ**

"అదిగో పులి....ఇదిగో తోక" అన్న సామెత సింగరేణి అధికారులకు దక్కుతుంది. "గంపెడు ఆశలతో" చూస్తున్న అధికారుల పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్(పి.ఆర్.పి)కథ మాత్రం అధికారులకు అంత చిక్కడం లేదు. "రేపు...మాపు"అంటూనే "కథ కంచికి మనం ఇంటికి" అన్న మాదిరిగా పి.ఆర్.పి ఎపిసోడ్ నడుస్తుంది. దసరాకు ముందే పి.ఆర్.పి అధికారుల "చేతి"కి అందుతుందనే ఆశ "చేతి" మాయాజాలంతో ముందుకు సాగు...తుంది. 2022-23వ సంవత్సరానికి చెందిన పి.ఆర్.పి డబ్బులు సుమారు రూ.110 కోట్ల వస్తాయనే ఊహలతో అధికారులు చేతి వేళ్లతో లెక్కలేసుకున్నారు. దసరా కు ముందే లాభాల వాటాకు ముందే వీటిని అధికారులకు అందిస్తే కార్మికవర్గం ఫైర్ అవుతారని అప్పట్లో యాజమాన్యం అధికారుల చెవ్వులలో పువ్వులు పెట్టిందనే ఆరోపణలు వెలువడ్డాయి. 2022-23వ సంవత్సరమే దిక్కులేదంటే, 2023-24 గురించే ఆలోచన చేయడం లేదు. దీనికి తోడు 2024-25 వ ఆర్థిక సంవత్సరం పూర్తి అయింది. దీని గురించి అసలు ఆలోచనే చేసే దిక్కు కానరావడం లేదు. మా పనితనానికి నిదర్శనంగా, మా హక్కు కింద ఇచ్చే పి.ఆర్.పి కి ఇంత కష్టాల అని అధికార వర్గం అంతర్గతంగా మదనపడుతుంది. కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సిఎంఓఏఐ) యూనియన్ శతావిధాల ప్రయత్నాలు చేసినా వారు కూడా అధికారులు కాబట్టి...ప్రకటనలు, వినతిపత్రాల తో, నల్లబ్యాడ్జిలతో సరిపెట్టుకున్నారు. దసరా పూర్తి అయింది. మరో 3 రోజులు దీపావళి.... రాబోయే క్రిస్మస్, సంక్రాంతి పండుగ వరకు సమస్య పరిష్కారం అవుతుందా వేచి చూద్దాం.

**- అధికారుల 'ప్రతిభ'కు పట్టంపై వివక్ష చూపుతున్నారని జూన్-12వ తేదీన సూర్య ముందే చెప్పింది**

సింగరేణి సంస్థ కోసం అహర్నిశలు శ్రమించే అధికారులు పర్ఫామెన్స్ రిలేటడ్ పే (పి.ఆర్.పి) డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారు. కార్మికుల వేతన ఒప్పందం ఐదు సంవత్సరాలకు ఒకసారి కాగా, అధికారుల వేతన ఒప్పందం 10 సంవత్సరాలకు ఒకసారి జరుగు తుంది. డీ.ఏ బేసిక్ లో 50 శాతం అదనంగా కలిపితే, మిగతా అలవెన్సులు పెరుగుతాయని ఉద్దేశంతో 2007లో ప్రతిభ ఆధారిత జీతం (పి.ఆర్.పి) ను అమలు చేశారు. పి.ఆర్.పి యజ మాన్యం, కేంద్ర ప్రభుత్వం మధ్య కోల్ ఇండియా లో ఏం.ఓ.యు చేసుకుని, దీని ఆధారంగా పి.ఆర్.పి. డబ్బులు చెల్లిస్తారు. కాగా ఇక్కడ మాత్రం సింగరేణి, రాష్ట్ర ప్రభుత్వం ఎనర్జీ సెక్రటరీ ద్వారా ఏం.ఓ.యు చేసుకుంటున్నారు. 2007 పే రివిజన్ ఆలస్యం కావడంతో 2014 వరకు పి.ఆర్.పి అమలు కాలేదు. దీంతో రిటైర్డ్ అధికారుల సంఘం ద్వారా సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఇది కాస్త రిటైర్డ్ అధికారులకు తీర్పు అనుకూలంగా వచ్చింది. అయినా వీరికి ఇక్కడ డబ్బులు చెల్లించలేదు. 2007-2014 వరకు 7 సంవత్సరాలకు గాను పి ఆర్.పి అందలేదు. 2014-2021 మధ్య అప్పటి సీఎం కేసీఆర్ పి.ఆర్.పి. డబ్బులు ఇప్పించారు. ఇక 20224-23, 2023-24. 2024-25 వరకు సంబంధించిన పి.ఆర్.పి డబ్బులు, 2007-2014 మధ్య 7 సంవత్సరాల పి.ఆర్.పి డబ్బుల కొరకు అధికారులు ఎదురు చూస్తున్నారు. 2007-2014 మధ్య పి.ఆర్.పి చెల్లించాలని కోర్టు ఆదేశాలు రావడంతో, వాటిని చెల్లించ డంలో జాప్యం మూలంగా, ప్రస్తుత పి.ఆర్.పి డబ్బులు చెల్లించడంలో జాప్యం జరుగుతుందని తెలిసింది. 15 సంవత్సరాల పి.ఆర్.పి డబ్బులు చెల్లించక పోవడం పై అధికారులలో కోపం ఉన్న యాజమాన్యం కు వ్యతిరేకంగా పోలేక లోపల మదనపడుతున్నారు. బొగ్గు ఉత్పత్తి కోసం నిరంతరం పోరాడే అధికారులకు పీ.ఆర్.పి ఒక శాపంగా మారింది.



# డిపో మేనేజర్లతో కరీంనగర్ రీజనల్ మేనేజర్ సమీక్షా సమావేశము

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ రీజియన్ పరిధిలోని 11 మంది డిపో మేనేజర్లతో కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి. రాజు, కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలోని సమావేశ మందిరములో సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశములో ఆర్థిక సంవత్సరము 2025-26 మొదటి, రెండవ త్రైమాసికాలకు (ఏప్రిల్ నుండి సెప్టెంబరు 25 వరకు) అన్ని డిపోల పనితీరును, ఆర్థిక పరిస్థితిని సమీక్షించారు. ఈ సమావేశములో బతుకమ్మ- దసరా పండగల సందర్భంగా ప్రకటించిన దసరా స్పెషల్ లక్కీ డ్రా విజేతలు 1) ఇ. రమేష్, కరీంనగర్, రూ.లు 25,000.00 2) సదానందం, గోదావరిఖని, రూ.లు 15,000.00 లను రీజనల్ మేనేజర్, కరీంనగర్ బి. రాజు, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు ఎస్. భూపతిరెడ్డి, పి. మల్లేశం అందరు డిపో మేనేజర్ల సమక్షములో శాలువాతో సన్మానించి, బహుమతి చెక్కులను అందజేసి, ఆర్టీసీ సేవలను ఆదరించి ఆర్టీసీ బస్సులలో ప్రయాణించినందులకు ధన్యవాదాలు తెలిపారు. ఇక ముందు కూడా ఆర్టీసీపై ఇదే ఆదరణను చూపించాలని కోరారు. మూడవ బహుమతి విజేత కె. నాగరాజు, జగిత్యాల అందుబాటులో లేని కారణంగా చెక్కు అందజేయబడలేదు. ఈ సమీక్షా సమావేశములో రీజియన్ లోని డిపో మేనేజర్లు ఎం. నాగభూషణం, గోదావరిఖని, ఎన్. వెంకన్న, హుస్నాబాద్, వి. రవీంద్రనాథ్, హుజురాబాద్, ఐ. విజయ మాధురి, కరీంనగర్- 1, ఎం. శ్రీనివాస్, కరీంనగర్- 2, వి. శ్రవణ్ కుమార్, మంథని, కె. కల్పన, జగిత్యాల, ఎన్. మనోహర్, కోరుట్ల, టి. దేవరాజు, మెట్పల్లి, టి. ప్రకాష రావు, సిరిసిల్ల, బి. శ్రీనివాస్. వేములవాడ పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ల కోసం ఈనెల 18న రాష్ట్ర బంద్‌కు తిమ్మాపూర్ బీసీ సంఘం మద్దతు

**సూర్య తిమ్మాపూర్**



బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపునిచ్చిన ఈనెల 18న రాష్ట్ర బంద్కు తిమ్మాపూర్ మండల బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. మండల కన్వీనర్ రావుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బీసీలకు జనాభా ప్రాతిపదికగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానం చేసినా, అమలు దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలు రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్నప్పటికీ రిజర్వేషన్లు కేవలం 27 శాతం మాత్రమే ఉండటం అన్యాయమని, అన్ని రాజకీయ పార్టీలు, సామాజిక సంఘాలు, ఎస్సీ, ఎస్టీ సమాజాలు కూడా బీసీ హక్కుల సాధన కోసం బంద్‌లో ఏకతాటిపై పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# మోతే బ్రిడ్జిపై తాత్కాలిక మరమత్తులు

**- మరమ్మతులు చేయించిన "జవ్వాజి హరీష్"**

**- మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం మోతే బ్రిడ్జి పై ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రధాన రోడ్డుపై గుంతలు గుంతలుగాఏర్పడి వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఇబ్బందులను గమనించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ వెంటనే స్పందించి రోడ్డుపైన మొరం పోయించి గుంతలను పూడ్చి బ్లేడు ట్రాక్టర్ తో చదును చేయించారు. రోడ్డు మరమ్మతులు చేపట్టి చదును చేయించిన జవ్వాజి హరీష్‌కు మోతే గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుమాళ్ళ మనోహర్**

**సూర్య గంగాధర**



ప్రమాదాల్లో గాయపడి, అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం భరోసానిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 180 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 46లక్షల 63వేల ఆర్థిక సహాయం మంజూర అయిందన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు గురువారం గంగాధర మండలం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ తో తమను ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి, సత్తు కనుకయ్య, రోమాల రమేష్, కర్ర విద్యాసాగర్ రెడ్డి, గుజ్జుల బాపు రెడ్డి తోట కరుణాకర్, వేముల భాస్కర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, వేముల అంజి, గరిగంటి కరుణాకర్, ముచ్చ శంకరయ్య, శ్రీనివాస్, మంత్రి మహేందర్ పాల్గొన్నారు.

# సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని కృష్ణవేణి హైస్కూల్‌లో గురువారం 108 సిబ్బంది విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సిపిఆర్ ప్రాముఖ్యత గురించి వారు వివరించారు. సిపిఆర్ తో ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పారెడ్డి రవీందర్ రెడ్డి, 108 సిబ్బంది రాజేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, అశోక్ రెడ్డి లు పాల్గొన్నారు.

# జనహితమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య, తిమ్మాపూర్**

ప్రజాహితమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.గురువారం ఎల్ఎండీ కాలనీలో ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 72 మందికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 19 లక్షల 51వేల రూపాయల విలువ చేసే చెక్కులు ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు అన్యాయం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకుండా ప్రజలను దగా చేశారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అనతికాలంలోనే కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత విద్యుత్ అందిస్తున్నదని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల సగటు మహిళలకు మేలు జరుగుతోందని,ప్రతిరోజూ పట్టణాలకు వెళ్లి షాపుల్లో పని చేసే మహిళలకు



నెలకు కనీసం వెయ్యి రూపాయల మేరకు బస్ చార్జీల ఖర్చు తప్పుతున్నాయన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం ప్రజల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని, అందులో భాగంగానే ప్రభుత్వ ఆస్పత్రులను, ఆరోగ్య కేంద్రాల్లో మందులను అందుబాటులో ఉంచడమే కాకుండా వాటిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రులను వెళ్లకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకోవాలన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకున్న నిరుపేదలకు ప్రభుత్వ పరంగా కొంత మేరకు ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్య మంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా సాయం అందజేస్తున్నామన్నారు. నిమ్స్ ఆస్పత్రుల్లో లక్షల్లో ఖర్చయ్యే వైద్య చికిత్సల కోసం ఎల్వోసీ ఇప్పిస్తున్నామన్నారు. దీని వల్ల పేదలకు పెద్ద మొత్తంలో ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ కింద తిమ్మాపూర్ మండలానికి ఇప్పటి వరకు 20 విడతలుగా 1364 మందికి 3,50,32,900 రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, కొత్త తిరుపతి రెడ్డి, చింతల తిరుపతిరెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, నోముల అనిల్ గౌడ్, గోదారి తిరుపతి, జేజేల సంపత్, పోతుగంటి శ్రీనివాస్, మేడి అంజయ్య, బానుక సంపత్, రాయమల్లు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ముందస్తు దీపావళి సంబరాలు

**సూర్య, కరీంనగర్**

దీపావళి పండుగ వెలుగులు నింపే పండుగ అని, ఆనందోత్సవాల మధ్య వేడుకగా నిర్వహించుకునేటువంటి గొప్ప పండుగని, చీకటిపై వెలుగు మరియు చెడుపై మంచి సాధించిన విజయం ఈ పండుగను సూచిస్తుందని, నరకాసురుడిని శ్రీకృష్ణుడు సంహరించిన సందర్భంగా ఈ వేడుకలను చాలా గొప్పగా జరుపుకుంటారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ముందస్తుగా నిర్వహించినటువంటి దీపావళి సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై వారు



మాట్లాడారు.ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ మహాలక్ష్మి మాత విగ్రహానికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజలు ఇళ్లకు, వీధులకు దీపాలను అలంకరిస్తారని, అన్ని మతాలవారు ఈ పండుగను జరుపుకోవడం ప్రత్యేకత అని వారు గుర్తు చేశారు. ప్రజలందరూ బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుకోవడం ఒక ఆనవాయితిగా వస్తున్నదని నేటికీ ఆ ఆనవాయితి కొనసాగించడం హర్షించదగ్గ విషయం అయినప్పటికీ ప్రకృతి పరంగా కాలుష్యం చోటు చేసుకుంటుందని తెలిపారు. ఈ రోజున మిఠాయిలు పంచుకుంటారని గృహాలను దీపాలతో అలంకరించుకొని ఆనంద కోలాహలంతో భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా జగతిని జాగృతం చేసే విధంగా ఈ పండుగను చాలా గొప్పగా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు బిసి నేతల వినతి పత్రం

**సూర్య, హుజురాబాద్**



బిసిలకు 42శాతం రిజర్వేషన్ అంశం పై హుజురాబాద్ పట్టణంలో వివిధ బిసి సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వేషన్లు ఎవరు ఇచ్చే బిక్ష కాదని, ఇది బిసిల హక్కు అని, తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బిసి రిజర్వేషన్ రక్షించుకోవడం కోసం ఈ నెల 18న బిసి జేఏసి ఇచ్చిన బందును విజయవంతం చేయాలని కోరారు. బిసిలను అన్ని రాజకీయ పార్టీలు మోసం చేస్తూ ఓట్ల కోసమే తాయిలాలు ఇస్తున్నాయని అన్నారు. బిసిలు చైతన్యవంతులయ్యారని, మా హక్కులు మేము కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సిటిజన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, సందెల వెంకన్న, ఇప్పకాయల సాగర్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, మార్త రవీందర్, తిరుపతి గౌడ్, నాగరాజు, భాస్కర్, శివమణి,మధుకర్,చందర్ రావు పాల్గొన్నారు.

## అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా...

**- డ్రైవర్ మృతి**

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామ శివారులో గురువారం తెల్లవారుజామున అదుపుతప్పిన ఇసుక ట్రాక్టర్ బోల్తా పడడంతో డ్రైవర్ మృతి చెందాడు. విలాసాగర్ నుండి పెద్ద పాపయ్యపల్లి గ్రామానికి ఇసుక తీసుకొని వచ్చి తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో అతివేగంగా నడుపుతున్న ట్రాక్టర్ అదుపు తప్పడంతో పొలాల వద్ద బోల్తా పడింది. ఈ సంఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ చింటూ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**సూర్య, వీణవంక**



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ నేడు ఎమ్మార్వో కార్యాలయం ముందు మహా ధర్నా కార్యక్రమానికి వీణవంక మండల పరిధిలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్, విహెచ్పీఎస్, ఎంఎస్పీ, విద్యార్థి నాయకులు, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఎమ్మార్పీఎస్, విహెచ్పీఎస్ హుజురాబాద్, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి వడ్డేపల్లి రమేష్ మాదిగ కోరారు.

## అక్రమ ఇసుక రవాణా

**- కేసు నమోదు**

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలం గద్దపాక గ్రామానికి చెందిన జక్కుల దేవేందర్ ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా గురువారం ఎస్ఐ శేఖర్ రెడ్డి పట్టుకున్నారు. గద్దపాక గ్రామ శివారుల్లో జరిగిన ఈ ఘటనపై వెంటనే చర్య తీసుకుని కేసు నమోదు చేశారు. అక్రమ ఇసుక రవాణాకు వ్యతిరేకంగా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని అధికారులు తెలిపారు. దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన శిక్షకు అనుకూలంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## ఎంపీ నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలి

**- సమాచార హక్కు చట్టం ద్వారా ఫిర్యాదు చేసిన నందెల్లి అవినాష్**

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ పట్టణంలోని 55 వ డివిజన్ మంకమ్మతోట హనుమాన్ దేవాలయం, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఎంపీ నిధుల కింద మంజూరైన రూ.10 లక్షల రూపాయల దుర్వినియోగంపై మున్సిపల్ అధికారులు విచారణ జరపాలని బిఆర్ఎస్ నాయకుడు నందెల్లి అవినాష్ డిమాండ్ చేశారు.సమాచార హక్కు చట్టం ద్వారా ఫిర్యాదు చేసిన ఆయన, 2023 ఆగస్టు 25న కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ ఫండ్ ద్వారా పది లక్షల రూపాయలతో దేవాలయం, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ, ఈరోజు వరకు ఏ పనులు ప్రారంభం కాలేదని పేర్కొన్నారు."దేవాలయం పనులు కానీ, కమ్యూనిటీ హాల్ పనులు కానీ, ఏదీ జరగలేదు. అయినా ఎంపీ నిధుల కింద మంజూరైన మొత్తం ఎక్కడ ఖర్చు అయ్యిందో తెలియడం లేదు" అని అవినాష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎంపీ నిధుల వినియోగంపై మున్సిపల్ అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర బంద్‌కు సిపిఐ మద్దతు

**- జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పిలుపు**

**సూర్య, కరీంనగర్**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటూ ఈ నెల 18న బీసీ సంఘాల జేఏసీ పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ప్రకటించారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ జీ.ఓ.9 జారీచేసినప్పటికీ, కొంతమంది కోర్టు వెళ్లడంతో హైకోర్టు స్టే ఇచ్చిందని తెలిపారు. బీసీల హక్కులపై కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలు మౌనం దుర్మార్గం అని విమర్శించారు.బీసీ రిజర్వేషన్ల సాధనకు అన్ని పార్టీలు, సంఘాలు కలిసి ఐక్య ఉద్యమం చేపట్టాలని, 18వ తేదీ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయడానికి సిపిఐ శ్రేణులు, ప్రజాసంఘాలు చురుకుగా పాల్గొనాలి అని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## జమ్మికుంట మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవులు

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు వరుసగా నాలుగు రోజులు సెలవులు ప్రకటించారు ఈ నెల 18, 19 శని, ఆదివారాలు సాధారణ సెలవులు కాగా సోమ, మంగళవారాలు దీపావళి పండుగ సందర్భంగా సెలవులు ప్రకటించారు. తిరిగి బుధవారం మార్కెట్ పునఃప్రారంభమవుతుందని చైర్పర్సన్ పుల్లూరి స్వప్న తెలిపారు కాగా గురువారం జమ్మికుంట మార్కెట్‌కు170 వాహనాలలో 1392 క్వింటాల పత్తి విక్రయానికి వచ్చింది. నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన వ్యాపారులు నాణ్యమైన విడిపత్తికి గరిష్ట ధర 6700,కనిష్ట ధర 5500,మోడల్ ధర 6500 చెల్లించి కొనుగోలు చేశారు.

## తేజస్ జూనియర్ కళాశాలలో 69వ ఎస్.జి.ఎఫ్ అండర్-17 క్రికెట్ జిల్లా సెలక్షన్ ప్రారంభం

**సూర్య, కరీంనగర్**



69వ ఎస్.జి.ఎఫ్ ఆధ్వర్యంలో అండర్-17 బాలుర క్రికెట్ కరీంనగర్ జిల్లా స్థాయి సెలక్షన్ పోటీలు తేజస్ జూనియర్ కళాశాలలో నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా ఎస్.జి.ఎఫ్ ప్రధాన కార్యదర్శి బి. వేణు గోపాల్, ఫిజికల్ డైరెక్టర్లు కె. కృష్ణ, ఏ. శ్రీనివాస్, బి. శ్రీనివాస్, ఎల్. వెంకటరమణ, నరేన్, కళాశాల చైర్మన్ సి.హెచ్. సతీష్ రావు పాల్గొన్నారు.పాల్గొన్న విద్యార్థులకు కళాశాల వసతి, భోజన సదుపాయాలు కల్పించారు. జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరచి జిల్లా పేరును నిలబెట్టాలని విద్యార్థులను చైర్మన్ సతీష్ రావు ప్రోత్సహించారు.

# సంస్థాగత ఎన్నికల్లో నూతన ఒరవడికి నాంది

**సూర్య, హుజురాబాద్.**

సంస్థాగత ఎన్నికల్లో తమ ప్రతినిధులను కార్యకర్తల ఆలోచనలకు అనుగుణంగా, పారదర్శకంగా, వారు మెచ్చిన వారినే జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకునే అవకాశం కాంగ్రెస్ పార్టీ ఇవ్వడం ద్వారా నూతన ఒరవడికి నాంది పలికిందని ఏఐసిసి పరిశీలకులు, కర్ణాటక రాష్ట్ర హంగల్ ఎమ్మెల్యే మన్నే శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజూరాబాద్ పట్టణంలోని ప్రతాప సాయి రెడ్డి గార్డెన్లో సంఘటన్ సృజన్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలతో సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని హుజురాబాద్ నియోజకవర్గం లోని హుజురాబాద్ జమ్మికుంట వీణవంక ఇల్లంద కుంట, సైదాపూర్, చిగురు మామిడి మండలాల కార్యకర్తలతో సమావేశం నిర్వహించి అధ్యక్ష పదవి కోసం పోటీపడ్డ అభ్యర్థుల నుండి కార్యకర్తల అభిప్రాయాలను పార్టీ పరిశీలకులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిప్రాయాలకు విలువనిచ్చి వారి ఆలోచనలకు అద్దం పడుతూ పారదర్శకంగా అధ్యక్ష పదవి ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ అధిష్టానం సంకల్పించింది అన్నారు. ఈ క్రమంలో ప్రతి నియోజకవర్గంలోని అన్ని మండలాల కు సంబంధించిన కార్యకర్తల మనోభావాలను తెలుసుకోవడానికి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో పార్టీ ప్రతినిధులు కార్యకర్తల అభిప్రాయాలను ప్రత్యక్షంగా తెలుసు



కొని వారి సూచనల మేరకే కార్యకర్తలు మెచ్చిన నాయకులనే జిల్లా అధ్యక్షులుగా నియమించే పద్ధతికి మొదలు పెట్టినట్లు ఆయన తెలిపారు. దక్షిణ భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలోనే ప్రజా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యక ర్తల అభిప్రాయాల మేరకే నాయకులను ఎంపిక చేసుకునే నూతన పద్ధతికి శ్రీకారం చుట్టిందని అన్నారు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఆలోచనల మేరకు ఈ విధానాన్ని ప్రారంభించినట్లు అందువల్లనే కార్యకర్తల వద్దకే అధిష్టాన ప్రతినిధులు వస్తున్నారని అన్నారు జిల్లా అధ్యక్షుని ఎన్నికలతో పాటు మండల బ్లాక్ స్థాయిల అధ్యక్షులు కూడా ఇదే రీతిలో భవిష్యత్తులో ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే బలమైన కలుపుకొని పోయే ప్రతిభ ఉన్న వ్యక్తికి అవకాశం లభిస్తుందని అన్నారు. అధ్యక్షులుగా అవకాశం రాని ఇతర నాయకులను పార్టీ పదవులు ఇచ్చి వారి సేవలను వినియోగించు కుంటామని అన్నారు. కార్యకర్తల అభిప్రాయాలను ఒక నివేదిక రూపంలో అధిష్టానానికి అందజేసి వారి ఆలోచన విధానాన్ని అనుగుణంగా ఉన్న వ్యక్తికి జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టడం జరుగుతుందని అన్నారు. పరిశీలకులు సత్యనారాయణ మాట్లాడ ుతూ... కార్యకర్తల ఆలోచనలు సూచనలు తీసుకోవడం కోసం నియోజకవర్గ కేంద్రాల్లో కార్యకర్తల సమావేశా లను ఏర్పా టు చేయడం జరిగిందన్నారు వారి సూచనల మేరకే నడుచుకుంటుందని, పార్టీ కోసం కష్టపడిన వారిని పార్టీ అక్కున చేసుకుంటుందని అన్నారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. కార్యకర్తల సూచనల మేరకే పార్టీ పదవులు ఇవ్వడం గొప్ప విషయమని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ బాబు మాట్లాడుతూ.... పారదర్శకంగా అధ్యక్ష పదవి ఎన్నికలు నిర్వహించాలని అధి ష్టానం నిర్ణయించడం గొప్ప విషయం అని కార్యకర్తల సూచనలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ రూపొందించిన కొత్త పద్ధతి ఇతరులకు ఆదర్శమని అన్నారు. ఈ సమావేశంలోటీపీసీసి పరిశీలకులు మ్యాడం బాలకృష్ణ , కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు, కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, గూడెపు సారంగపాణి, తిప్పారపు సంపత్, సొల్లు బాబు, మేకల తిరుపతి, పొనగంటి మల్లయ్య, దొంత రమేష్,కే వెంకన్న, దేశిని కోటి, కొల్లూరి కిరణ్, కాజీపేట శ్రీనివాస్, ఆలేటి సుశీల, పుష్పలత, రేణుక, పాల్గొన్నారు.

# మెటా ఫండ్ పేరుతో ఆన్‌లైన్ కాయిన్ మోసం

## - కింగ్‌పిన్ వరాల లోకేశ్వర్‌రావు అరెస్ట్ - రూ. 25 నుంచి 30 కోట్లు మోసం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

'మెటా ఫండ్' పేరుతో ఆన్‌లైన్‌లో నకిలీ కాయిన్ యాప్ సృష్టించి ప్రజలను మోసగించిన ప్రధాన నిందితుడు వరాల లోకేశ్వర్‌రావు (32) ను కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మోసం ద్వారా సుమారు రూ. 25 నుంచి 30 కోట్ల వరకు పెట్టుబడులు వసూలు చేసి వందలాది మందిని మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు.గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి గౌస్ ఆలం వివరాలు ప్రకటించారు.సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ల తయారీలో నైపుణ్యం కలిగిన లోకేశ్వర్‌రావు, కరీంనగర్‌కు చెందిన తులసి ప్రకాష్ (56), బూర శ్రీధర్ (54), దాసరి రాజు (39), దాసరి రమేష్ (50), కట్ల సతీష్ (49) లతో కలిసి ఈ మోసం ప్రణాళిక రచించాడు.'మెటా ఫండ్' పేరుతో నకిలీ ఆన్‌లైన్ యాప్, కాయిన్లు రూపొందిం చారు."రూ. 90,000 పెట్టుబడి పెడితే 1,000 కాయిన్లు ఇస్తాం, నెలలో మూడింతల లాభం వస్తుంది" అని ప్రచారం చేశారు.బాధితులను నమ్మించేందుకు రిసార్ట్‌లు, గోవా, విదేశీ టూర్‌లకు తీసుకెళ్లారు.నగదు రూపంలో డబ్బు తీసుకుని, ఆన్‌లైన్‌లో నకిలీ కాయిన్ ఐడీలు కేటాయించారు. లాభాలు విత్‌డ్రా చేయలేని విధంగా



యాప్‌ను రూపొందించారు.చివరికి యాప్‌ను ఆన్‌లైన్ నుండి తొలగించి పరారయ్యారు.దీనికి సంబంధించి కరీంనగర్ రూరల్, కరీంనగర్–%××% టౌన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమో దు అయ్యాయి.ఇప్పటికే తులసి ప్రకాష్, బూర శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. ప్రధాన నిందితుడు వరాల లోకేశ్వర్‌రావును బుధవారం రాత్రి అలుగునూరు (ఎల్.యం.డి.) వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితుని నుండి బాధితుల డబ్బుతో కొనుగోలు చేసిన ఆస్తుల పత్రాలు,30 తులాల బంగారం,మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు,ఒక బి.ఎం. డబ్ల్యూ కారు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును సవాల్‌గా తీసుకుని తక్షణమే ఛేదించిన పోలీసు బృందాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభినందిం చారు.అధిక లాభాలు వస్తాయని చెప్పి పెట్టుబడులు పెట్టమని ఎవరైనా చెబితే జాగ్రత్త వహించాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం విజ్ఞప్తి చేశారు.అనుమానాస్పద యాప్‌లు, పెట్టుబడి పథకాలలో డబ్బు పెట్టి మోసపోవద్దని సూచించారు.మోసాలు గమనించిన వెంటనే %ణఖుశ్రీ–%100 లేదా 1930 (సైబర్ హెల్ప్‌లైన్) కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

# ఆర్టీసీ బస్సుల ఢీ

## - ప్రయాణికులకు గాయాలు

**సూర్య, శంకరపట్నం:**

శంకరపట్నం మండలంలోని కేశవపట్నం బస్టాండ్ వద్ద గురువారం రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. వేములవాడ నుంచి వరంగల్ కు వెళ్తున్న బస్సు (టిజి 23 జెడ్ 0004)ను ఎదురుగా వచ్చిన బస్సు (టిఎస్ 02 యుఏ 9139) అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొంత మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఫిర్యాది మీజా షబ్బీర్ బేగ్ దరఖాస్తు ఇవ్వడంతో ఎస్ఐ శేఖర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గాయపడిన ప్రయాణికులను సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది.



# ఫస్ట్ రెస్పాండర్‌గా పోలీసులు ప్రాణాలు రక్షించాలి

## - కరీంనగర్ సీపీ గౌష్ ఆలం ఐపీఎస్

## - పోలీసులకు కంటి పరీక్షలతో పాటు అత్యవసర సీపీఆర్ శిక్షణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గుండెపోటు వంటి అత్యవసర సమయాల్లో ప్రాణా లను కాపాడేందుకు అవలంబించాల్సిన సీపీఆర్ (కార్డియో పల్మనరీ రెసిసికేషన్) పద్ధతిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ అన్నారు. ఈనెల 13 నుండి 17 వరకు జరుగుతున్న సీపీఆర్ అవగాహన వారోత్సవాలలో భాగంగా గురువారం కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ నందు పోలీసు అధికారులకు, సిబ్బందికి కంటి పరీక్షలతో పాటు సీపీఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.సమాజంలో ఫస్ట్ రెస్పాండర్'గా పోలీసులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటారని సీపీ తెలిపారు. ముఖ్యంగా బ్లూ కోల్ట్స్ అధికారులు వెంటనే స్పందించి సీపీఆర్ చేసినట్ల యితే ప్రాణాలను రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయ న్నారు.ఈ మధ్యకాలంలో వయస్సుతో నిమిత్తం లేకుండా గుండెపోటు సంభవి స్తుండటం ఆందోళన కలిగిస్తోందని, అందువల్ల ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులకు కూడా సీపీఆర్ పై అవగాహన అవసరమని సూచిం చారు.ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఇతరులకు, కుటుంబ సభ్యులకు నేర్పిం చాలన్నారు. పోలీసు శాఖ తరుపున కమీషనరేట్‌లోని అన్ని పోలీసు స్టేష న్లకు (స్టేషన్ కి రెండు చొప్పున) డెమో బొమ్మలను కొనుగోలు చేసి సిబ్బంది రెగ్యులర్ ప్రాక్టీస్ కోసం అందజేస్తామని సీపీ ప్రకటించారు. శిక్షణలో భాగంగా వైద్యులు సీపీఆర్ సమయంలో చేయవలసిన, చేయ కూడని పనులను గురించి డెమో ద్వారా సిబ్బందికి అవగాహన కల్పిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, అడిషనల్ డీసీపీ వెంకటరమణ , భీం రావు , ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, డాక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారులపై దాడి

## - ఇద్దరి వ్యక్తుల రిమాండ్

**సూర్య కోనరావుపేట**



ఫారెస్ట్ అధికారులపై దాడి చేసిన ఇద్దరు వ్యక్తులను కోనరావుపేట పోలీసులు రిమాండ్‌కు తరలించారు. మండలంలోని మర్రిమడ్ల కు చెందిన కడకుంట్ల విజయ్, చెలిమెల ప్రవీణ్ అనే వ్యక్తులు ఈనెల 11వ తేదీన రాత్రి సమయంలో మర్రిమడ్ల ఏకలవ్య స్కూల్ వద్ద మద్యం సేవిస్తూ విధి నిర్వహణలో ఉన్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుదర్శన్, సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్, బీట్ స్టాఫ్ బలరాంను అడ్డుకొని గొడవపడి దాడికి పాల్పడ్డారు.ఈ ఘటనపై ఎఫ్‌బీఓ సుదర్శన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ కె. ప్రశాంత్ రెడ్డి దర్యాప్తు చేసి నిందితులను పట్టుకొని గురువారం కోర్టుకు తరలించారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.



# తహసీల్దార్ కార్యాలయంను ఆకస్మికంకా తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య, గొల్లపల్లి**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం తహసిల్దార్ కార్యాలయం ను గురువారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తుల ను పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు అనంతరం పలు రికార్డులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, గొల్లపెల్లి మండల తహసిల్దార్ ఎండి మాజీద్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదాల పట్ల నిర్లక్ష్యం




**సూర్య, వీణవంక**

వీణవంక గ్రామం నుండి లక్ష్మక్క పల్లి, కాపులపల్లి వైపు సాగే ప్రధాన రహదారి అది. నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు, వందల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగించే ముఖ్యమైన దారి. అయితే ఆ రహదారిలో ఒక చోట పొంచి ఉన్న ప్రమాదం గురించి స్థానిక ప్రజలు, వాహనదారులు ఎప్పుడూ ఆందోళన చెందుతూనే ఉంటారు. ముఖ్యంగా ఆ దారిలోని ఒక కల్వర్టు (చిన్న వంతెన) ప్రాంతం మరియు దాని పక్కనే ఉన్న మూలమలుపు వద్ద పెద్ద పెద్ద చెట్లు దట్టంగా పెరిగిపోయాయి. ఆ చెట్ల కొమ్మలు, ఆకులు అడ్డంగా ఉండడం వల్ల అటువైపు నుంచి వచ్చే వాహనాలు ఇటువైపు వారికి, ఇటువైపు నుంచి వెళ్లే వాహనాలు అటువైపు వారికి ఏమాత్రం కనిపించడం లేదు. మలుపు తీసుకోవడం దాదాపుగా అసాధ్యంగా మారి, ఏ క్షణంలోనైనా ప్రమాదం జరగవచ్చనే భయం అందరిని వెంటాడుతోంది. ఆ చెట్లు అడ్డంగా ఉండడం వల్ల పక్క నుంచి వాహనం వస్తుందో లేదో తెలియదు. ఒక్కోసారి వేగంగా వచ్చే లారీలు, ట్రాక్టర్లు కనిపించక ప్రమాదాలు జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి. స్థానిక గ్రామ ప్రజలు అనేకసార్లు అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి ఆ మూలమలుపు వద్ద ఉన్న ప్రమాదకరమైన చెట్లను తొలగించి, రోడ్డుకు ఇరువైపులా స్పష్టమైన దృశ్య గోచరత కల్పించాలని కోరారు. ముఖ్యంగా కల్వర్టు దాటే సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాల్సి వస్తుందని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాల మీదకు తెస్తుందని వివరించారు. కానీ అధికారుల వైపు నుంచి మాత్రం ఎలాంటి స్పంద న లేదు. ప్రజల విజ్ఞప్తులను, వాహనదారుల ఆందోళనలను వారు పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తున్నారు. 'నిమ్మకు నీరు ఎత్తినట్లు'గా వారి తీరు ఉందని, ప్రమాదం జరిగే వరకు ఎదురుచూస్తున్నారా అని వాహనదారులు, గ్రామ ప్రజలు వాపోతున్నారు. ప్రమాదాలు జరిగితే ఆ తర్వాత వచ్చి విచారించే కంటే, ముందే నివారణ చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత కాదా...?? అని వాహనదారులు, రైతులు ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కళ్లు తెరిచి, తక్షణమే ఆ ప్రమాదకరమైన చెట్లను తొలగించాలని, తద్వారా ఆ రహదారిలో ప్రయాణించే ప్రజలు, వాహనదారులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరేలా చూడాలని గ్రామ ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

## చిగురుమామిడి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్.

**- ఘన స్వాగతం పలికిన మండల పరిషత్ ఉద్యోగులు**

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి ఎంపీడీవో గా తూపట్ల విజయ్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో మధుసూదన్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయగా ఆ స్థానంలో విజయ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిమ్మాపూర్ నుండి డిప్యూటేషన్ పై జమ్మికుంటలో విధులు నిర్వహిస్తూ చిగురుమామిడికి అధికారులు ఆదేశాల మేరకు వచ్చినట్టు చెప్పారు.మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని మండల ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ కోరారు.గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. చిగురుమామిడి ఎంపీఓగా కిరణ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నారు.కిరణ్ కుమార్ గతంలో చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో కార్యదర్శిగా పనిచేసే పలు గ్రామాలు అభివృద్ధికి కృషి చేశారు.బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను మండల పరిషత్ ఉద్యోగులు,కారోబార్ లు కలిసి శు భాకాంక్షలు తెలిపారు.చిగురుమామిడి ఎంపీడీవో గా విజయ్ కుమార్,ఎంపిఓగా కిరణ్ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఇందుర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింతపూల నరేందర్ పటేల్,మాజీసర్పంచ్ పుల్లూరి రాజు,హుస్నాబాద్ ఏఎంసి డైరెక్టర్ బొడిగె పరశురాములు గౌడ్,చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అందె సురేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## 18న జరిగే రాష్ట్ర బందుకు టిజేఎస్ సంపూర్ణ మద్దతు

**సూర్య, హుజురాబాద్**



బిసి రిజర్వేషన్ల సాధనకు బిసి జెఎసి ఈనెల 18న 'బంద్ ఫర్ జస్టిస్' రాష్ట్ర బంద్ కు టిజేఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించినదని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహా లోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని అన్నారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందని అన్నారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవో తో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద ఇటీవల హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపో యాయని అన్నారు. 18 న జరిగే బంద్‌కు ప్రజాస్వామిక వాదులందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా మద్దతు పలకాలని ఆయన అన్నారు.

## కొలనూర్‌లో పేకాట స్థావరం పై పోలీసుల దాడి.

**సూర్య, ఓదెల**

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొలనూరు గ్రామ శివారు పరిసర ప్రాంతం లో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం పై పోత్కపల్లి పోలీసులు వెళ్లి రైడ్ చేసి 5 వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 3050/- రూపాయలు, పేక పత్తలు స్వాధీనం చేసినట్లు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్ఐ గారు హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## ఈనెల 18న బందు పర్ జస్టిస్ ను విజయవంతం చేద్దాం

**సూర్య, వీర్నపల్లి**



బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు వీర్నపల్లి మండల కేంద్రంలో గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పరమాల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మేకల పరిసరాములు సూచన మేరకు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీర్నపల్లి మండల అధ్యక్షులు పరమాల మల్లేశం యాదవ్ మాట్లాడుతూ.. వీర్నపల్లి మండల వ్యాప్తంగా ఈనెల 18న బందు పర్ జస్టిస్ ను విజయవంతంగా పాటించండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో జీవో నెంబర్ 9 చట్టం చేసింది. అయితే ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదలైన తర్వాత తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడం బీసీలకు తీవ్ర నిరాశ కలిగించింది. ఈ పరిణామం బీసీలపై జరిగిన అన్యాయం స్పష్టమని బీసీ ఐక్యత బలాన్ని చూపించాల్సిన అవసరం ఎంతో ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అన్నారు. బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బంధు పర్ జస్టిస్ వ్యాప్తంగా శాంతియుతంగా విజయవంతం నిర్వహించాలి ఇది కేవలం బీసీలకే కాదు సామాజిక న్యాయం కోరే ప్రతి ఒక్కరి ఉద్యమం అని ఆయన పిలుపునిచ్చారు. అన్ని బీసీ సంఘాలు ఉద్యోగ సంఘాలు విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు అలాగే అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులు ఏకతాటి పైకి వచ్చి ప్రతి ఒక్క షాపులను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పని నరసింగం ,ఉపాధ్యక్షులు సీర్ల శ్రీనివాస్ ,కార్యదర్శి ఆకుల మహేందర్ గౌడ్, సలహాదారుడు దేశరాజు సత్తయ్య ,కళాకారుల మండల అధ్యక్షులు నేరెళ్ల ముత్యం గౌడ్, దేశరాజు లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడలకు గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలో నిర్వహించిన మండల స్థాయి కే జి ఎఫ్ క్రీడలలో గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని వెన్య పటేల్ జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఎస్ జి ఎఫ్ అధికారి శ్రీనివాస్ గురువారం నాడు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అరుంధతి మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటలు లాంటివి తప్పకుండా ఉండాలి విద్యార్థిని విద్యార్థులు మైదానాల్లో ఆడుకున్నప్పుడే వారిలో మానసిక భౌతిక వికాసం జరుగుతుందని అన్నారు. అదే ఉద్దేశంతో మా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులను క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నమని తెలిపారు. ఉపాధ్యాయులు రఫీక్,హేమలత, సృజన పలువురు విద్యార్థులను అభినందించారు



## వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ హెల్మెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలి.

**- ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్.**

**సూర్య, జగిత్యాల:**



పద్దెనిమిది సంవత్సరాలు దాటిన తరువాత తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని, హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. జగిత్యాల జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు స్థానిక ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు 18 సంవత్సరాలు దాటిన తరువాత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని అదేవిధంగా హెల్మెట్ ధరించాలని కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పించారు. టౌన్ ఎస్ఐ రవి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ నుండి నుండి వచ్చిన లింకులు ఓపెన్ చేయవద్దని విద్యార్థులు ఫోటోలు స్టేటస్ లో గాని ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేయకూడదని పోస్ట్ చేసిన పక్షంలో ఏఐ ద్వారా మార్ఫింగ్ చేసి బ్లాక్మెయిల్ చేసే అవకాశం ఉన్నందున ఫోటోలు పోస్ట్ చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్, పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో గర్భిణీలకు సీమంతం, పోషణ్ అభియాన్ పథకం

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం రైతు వేదికలో గురువారం పోషణ్ అభియాన్ మాసం ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహితమైన ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి గర్భిణీలకు సీమంతం నిర్వహించారు. పోషకాహారం యొక్క ప్రాముఖ్యత పై మహిళలకు, ప్రజలకు అవగాహన కల్పించారు. గర్భిణీల ఆరోగ్యం, పోషణ పై సమగ్ర సమాచారం అందించి, వారి సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పోషణ్ అభియాన్ ద్వారా మహిళలు, పిల్లల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని సరస్వతి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీలత, డీఎంహెచ్ఓ చందు, ఎంఆర్ సురేఖ, ఎంపిడివో కృష్ణ ప్రసాద్ తో పాటు ఇతర అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సీతంపేట వాసి గట్టయ్య యాదవ్‌కు కామర్స్‌లో డాక్టరేట్

**సూర్య, ఇల్లందకుంట**



మండలంలో ని సీతంపేట గ్రామానికి చెందిన బక్కతట్ల గట్టయ్య ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలో డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ డి. చెన్నప్ప పర్యవేక్షణలో ఈ-నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ ఇన్ తెలంగాణ - ఏ స్టడీ ఆఫ్ సెలెక్ట్ డిస్ట్రిక్ట్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై గట్టయ్య చేసిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ అధికారులు ఆయనకు పి హెచ్ డి పట్టాను ప్రధానం చేసినట్లు ప్రకటించారు. ప్రస్తుతం గట్టయ్య హనుమకొండలోని భీమారంలో ఎన్ ఆర్ ఐ జూనియర్ కళాశాల లో డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా సీతంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి తెడ్ల ఓదెలు, మాజీ సర్పంచ్ మూడెత్తుల వెంకటస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజం వెంకటస్వామి తో పాటు విద్యావంతులు ముడతనపల్లి మధుసూదన్ దాసరి కుమారస్వామి, మేకల కృష్ణ బక్కతట్ల బిక్షపతి,మేకల గణేష్ తెడ్ల బాబయ్య బకతట్ల రవీందర్, లు గట్టయ్య ను అభినందించారు.

## నిజామాబాద్ గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య, కోనరావుపేట**

నిజామాబాద్ గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముశ్నం రాజయ్య గౌడ్, ఉపాధ్యక్షుడిగా జవ్వాజి శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా గుండ మహేష్ గౌడ్, కార్యదర్శిగా గుండ తిరుపతి గౌడ్ లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా ముశ్నం శ్రీకాంత్ గౌడ్, బాలసాని రాజు గౌడ్, ముశ్నం శ్రీనివాస్ గౌడ్, తాళ్లపెల్లి మధు గౌడ్‌లను ఎన్నుకున్నారు.



# రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు

**- వ్యవసాయ సర్వీసులు వేగంగా మంజూరు - కరీంనగర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ బాబు**

**సూర్య, కరీంనగర్**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముకైన రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలు మరియు వ్యవసాయ సర్వీసులను అందిస్తున్నామని కరీంనగర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2023లో 996, 2024లో 1094, 2025 (అక్టోబర్ 16 వరకు) 516 వ్యవసాయ సర్వీసులు విడుదలయినట్టు తెలిపారు. 2024తో పోలిస్తే 2025లో 13%-%15% పెరుగుదల గమనార్హం.ప్రతి వారంలో ప్రత్యేక సమీక్షా సమావేశాలు నిర్వహించి సర్వీసుల మంజూరును వేగవంతం చేస్తున్నారు.రైతులకు అన్ని దశల్లో SMS అప్డేట్స్ అందుతున్నాయి.బీ లింక్ ద్వారా పూర్తి స్టేటస్ తెలుసుకోవచ్చు అని అన్నారు. అవసరమైన మెటీరియల్ అందుబాటులో ఉంచి, రైతులు ఏ డబ్బు చెల్లించకుండానే సర్వీసులు పొందేలా ఏర్పాట్లు చేశారు. సమస్యల కోసం 1912 ఫోన్ చేయవచ్చని సూచించారు.ట్రాన్స్ఫార్మర్లు, పోల్‌లు, లైన్ల మరమ్మత్తులు, మధ్య స్తంభాలు, స్పేసర్స్ వంటి సమస్య లను తక్షణమే పరిష్కరి స్తున్నారు.



2024లో 629, 2025లో 34 కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశారు. రైతుల సమస్యలకు చేరువగా, "పొలంబాట" కార్యక్రమం ద్వారా 762 పర్యటనలు చేసి సమస్యలు పరిష్కరిస్తున్నారు. రైతుల కోసం విద్యుత్ సేవలను వేగవంతం చేసి, నిబద్ధతతో పని చేస్తున్నారని, మంజూరులో అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని స్పష్టంగా తెలిపారు.



## ఉద్యోగ, ఉపాధ్యాయ వాగ్దానాలు నెరవేర్చకపోతే ఉద్యమ బాటలో పీఆర్టీయు

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి**

**సూర్య, కరీంనగర్**

పీఆర్టీయు టీఎస్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున టి ఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 9 లోపు ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోతే, పీఆర్టీయు ఉద్యమ బాటలోకి దిగుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజుల్లోపే PRC, DAలు, పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు ఒక్క సమస్యకైనా పరిష్కారం చూపలేదని విమర్శించారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు బకాయిల కోసం ఎదురుచూస్తూ ఇబ్బందులు పడుతున్నారని, కొందరు ఆర్థిక ఇబ్బందుల వల్ల తీవ్రస్థితికి చేరుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు అయిలేని కరుణాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన స్వాగతోపన్యాసం చేస్తూ, జిల్లా శాఖ తరపున చేస్తున్న కార్యక్రమాలకు రాష్ట్ర నాయకత్వం అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి జయపాల్ రెడ్డి తన నివేదికలో ప్రాతినిధ్యాలు, సాధనాలు, ఆర్థిక వివరాలు వివరించారు. కరీంనగర్ జిల్లాలోని 21 గ్రామాలకు 17% HRA మంజూరైన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్, ఆడిట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాఘవరెడ్డి, తిరుపతి రెడ్డి, జమీల్, దారం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.సమావేశం ముగింపు సందర్భంగా పదోన్నతి పొందిన 100 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. మొత్తం 500 మంది సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## గ్రామ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

**సూర్యరాయికల్**

గ్రామాల్లో అభివృద్ధి పనుల పట్ల అధికారులు దృష్టి సారించి,పనులు పూర్తి చేయాలని జిల్లా పంచాయతి అధికారి మదన్ మోహన్ అన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ,ఇందిరమ్మ ఇండ్లు,ఇంటి పన్ను వసూళ్ళు ఇతర అంశములపై మండల పరిషత్ కార్యాలయములో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలని,కూలీలకు వేతనాలు అందేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇళ్లు త్వరిత గతిన పూర్తి చేసేలా లబ్ధిదారులకు సూచనలు అందించాలని ఆయన అన్నారు.అలాగే ఇంటి పన్ను వసూళ్లు జరిపి గ్రామాల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని అన్నారు.ఇట్టి కార్యక్రమములో ఎంపిడిఓ బి.చిరంజీవి,విజిలెన్స్ అధికారి దేవేందర్, ఎంపిఓ కె సుష్మ, ఏపీఓ యం. దివ్య,హౌసింగ్ ఏఈ తిరుమల, పంచాయతి కార్యదర్శులు,టి.ఏ.ఫీల్డ్ అసిస్టెంట్లు,మెట్ లు పాల్గొన్నారు.






## ఎరుకలజాతి ప్రజలకోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**- ఎరుకల ప్రజాసమితి రాష్ట్రాధ్యక్షుడు తిరుపతి..**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఎరుకలజాతి ప్రజలకు ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించాలని తెలంగాణ ఎరుకల ప్రజాసమితి రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబులో జిల్లాఅధ్యక్షుడు మానుపాటి రవి, రాష్ట్రఉపాధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, పందుల సంఖ్యను తగ్గించడంలో భాగంగా వాటిని చంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. పందులను చంపడం నిలిపివేయాలని అధికారులను కోరారు. పందుల పెంపకముదారులకు ఒక్కొక్కరికి 10 గుంటల చొప్పున స్థలం ఇప్పించాలని, కమ్యూనిటీ హాల్ కట్టించాలని, ఎరుకల నిరుద్యోగులకు మున్సిపల్ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని, బ్యాంకులకు సంబందం లేకుండా కుటుంబానికి రూ. 10లక్షల రుణాలు అందించాలన్నారు. ప్రభుత్వ కమర్షియల్ భవనాల్లో షట్టర్లు కేటాయించాలని, ప్రతీ జిల్లా కేంద్రంలో ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 5వందలకోట్ల నిధిని విడుదల చేయాలని ఆయన అల్టిమేటం ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి, సంపత్, లోకిని రాజయ్య, రేవెళ్లి శీనయ్య, సార్ల రాజయ్య, కుర్ర శంకర్, మానుపాటి సంపత్, లోకిని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలల న్యాయమండలి ప్రారంభించిన ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కావేటి సృజన

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలో జిల్లా బాలల న్యాయమండలిని జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కావేటి సృజన గురువారం ప్రారంభించారు. పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో ఏర్పాటుచేసిన ఈ ప్రత్యేక న్యాయస్థానంలో 18 సంవత్సరాల లోపు నేరా రూపంలో ఎదుర్కొంటున్న బాలలకు సంబంధించి కేసుల విచారణ జరుగుతుందని ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం మాట్లాడుతూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా కలెక్టర్ ఎం హరిత సూచనలతో ఈ జువైనల్ జస్టిస్ బోర్డ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రజలంతా బాలల హక్కులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో బోర్డ్ మెంబర్ రమణ, జిపి కళ్యాణ్ చక్రవర్తి , సిరిసిల్ల బార్ సెక్రెటరీ టి వెంకట్, వేములవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సీనియర్ అసిస్టెంట్ సంతోష్ , జూనియర్ అసిస్టెంట్ శోభన, ఐసిడిఎస్ డి సి పి ఓ కవిత, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ స్రవంతి, లీగల్ ఆఫీసర్ అంజయ్య, కౌన్సిలర్లు భార్గవి, మౌనిక, సోషల్ వర్కర్లు అభిలాష్, రమణ, సుష్మ, సాయిరాం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ అంజయ్య, సభ్యులు కమ్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## కోల్ ఇండియాలో సింగరేణి కి 5 బంగారు,9 ఇతర పతకాలు

**- మిస్టర్ కోల్ ఇండియా టైటిల్ విన్నర్ గా శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



నాగపూర్ లో జరుగుతున్న కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ అండ్ బాడీ బిల్డింగ్ పోటీలలో సింగరేణి సంస్థ భూపాలపల్లి ఏరియా లోని ఉద్యోగులు పతకాలు సాధించారని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలియజేశారు. భూపాలపల్లి ఏరియా కెటికే-6 ఇంక్లైన్ లో కోల్ కట్టర్ గా పనిచేస్తున్న ఎస్.శ్రీనివాసరెడ్డి బాడీ బిల్డింగ్ 85 కేజీ ల విభాగం లో బంగారు పతకం, పవర్ లిఫ్టింగ్ 120 కేజీ ల విభాగంలో సీనియర్ అండర్ మేనేజర్ మీర్జా యాసీన్ బేగ్ బంగారు పతకం, పవర్ లిఫ్టింగ్ 59 కేజీల విభాగంలో ట్రామర్ బానోత్ రమేష్ బంగారు పతకం, పవర్ లిఫ్టింగ్-మహిళలు 69 కేజీ ల విభాగంలో జనరల్ అసిస్టెంట్ డి.అనుష వెండి పతకాలు సాధించారు. వారిని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, ఎస్వోటూ జీఎం కవీంద్ర, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు ,ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

**సింగరేణి విజేతలు వీరే...**

పవర్ లిఫ్టింగ్ లో ఆర్జీ-1 నుండి పి.వంశీ కృష్ణ, ఆర్జీ-2 నుంచి ఎస్ కె.హసీయా బేగం, మణుగూరు నుంచి కె.అనిల్ కుమార్, కొత్తగూడెం నుండి పి.పవన్ కుమార్(2 పతకాలు), ఏం.రామకృష్ణ, శ్రీరాంపూర్ నుండి మహంకాళి అజయ్, ఆర్జీ-3 నుండి ఆర్.అర్జున్, బెల్లంపల్లి నుండి జె.మొగిలి, మందమర్రి నుండి బి.వెంకటస్వామి విజేతలుగా నిలిచారు. పవర్, వెయిట్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ లో 5 బంగారు, 6 సిల్వర్, 3 బ్రాంజ్ పతకాలు అందుకున్నారు. వీరందరిని సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్ లు గౌతమ్ పోట్రు, ఎల్.వి.సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, మోకాళ్ళ తిరుమల్ రావు, బి.వెంకన్న జాదవ్, జీఎంలు ఐత మనోహర్, నరేంద్ర సుధాకరరావు, ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, మునిగంటి శ్రీనివాస్, నలజాల రాధాకృష్ణ, దొనకొండ లలిత్ కుమార్, బండి వెంకటయ్య, కొలిపాక నాగేశ్వరరావు, దుర్గం రాంచందర్, వీసం కృష్ణయ్య లు అభినందించారు.




## పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**- బి.ఎల్.ఓ. లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి**

**- ఓటర్ ఐడి కార్డుల పంపిణీ వెంటనే పూర్తి చేయాలి**

**- జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టర్లతో గురువారం రాష్ట్ర సీఈఓ సుదర్శన్ రెడ్డి, ఓటర్ జాబితా సంబంధించి పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్ కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.బూత్ స్థాయి అధికారుల నియామకం, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై కలెక్టర్ లకు సీఈఓ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితా సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కడైనా ఉంటే కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పెండింగ్ ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి, నోటీస్ పీరియడ్ జారీ చేసిన 7 రోజుల లోగా పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ బూత్ కు బూత్ స్థాయి అధికారి (బి.ఎల్.ఓ.) నియామకం పూర్తి కావాలని, బిఎల్ఓ లకు ఐడి కార్డులు జారీ చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటర్ ఐడి కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, అధికారులు, పాల్గొన్నారు.

# ఈనెల 18న రాష్ట్ర బంధును విజయవంతం చేద్దాం

**- బీసీ రిజర్వేషన్లను సాధించుకుందాం.. - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

**సూర్య సిరిసిల్ల టౌన్**

బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే కు వ్యతిరేకంగా ఈనెల 18 శనివారం రోజున రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు తెలిపారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంఘాలతో అఖిలపక్ష సమావేశాన్ని పర్శ హన్మాండ్లు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశంలో ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ కు అన్ని ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయని అన్నారు.ఈ వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ కు రాష్ట్రవ్యాప్తంగా బిజెపి, బిఆర్ఎస్, టీ జెయస్,సిపిఐ,సిపిఎం,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,ఎంఆర్పిఎస్ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయని అన్నారు.



శనివారం రోజున బంద్ కు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతోపాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో ప్రైవేటు,ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు,విద్యాసంస్థలు,ఆర్టీసీ,హెూటల్స్, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు.జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ అగ్రవర్ణాలకు మేము వ్యతిరేకం కాదని ఒకరిద్దరూ వ్యక్తులు చేయడం వలన బీసీల నోటికాడి కూడును ఎత్తుకుపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు.అటువంటి వ్యక్తుల వలన సమాజంలో కులాల మధ్య విద్వేషాలు ఏర్పడతాయని ఆవ్యక్తులను వారి కుల సమాజం నియంత్రించాలని ప్రతినిధులు పిలుపునిచ్చారు. హైకోర్టు,సుప్రీంకోర్టులో కేసులను ఉపసంహరించు కోవాలని వారు డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు సాధించుకునే వరకు జేఏసీగా ఏర్పడి పోరాటలతో ఉద్యమ బాట పట్టాలని సమావేశంలో తీర్మానించారు.ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య,అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షులు కత్తెర దేవదాస్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు,సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్,ఆవునూరి ప్రభాకర్,నేదురి లక్ష్మణ్గౌ,ల్లపల్లి పరశురాములు,చొక్కాల రాము, అన్నల్దాస్ భాను,గడ్డం కిరణ్,కొమ్ము త్యాగరాజు, చెరుకు మోహన్,ఆకునూరి ప్రవీణ్,కంసాల మల్లేశం,వంతడుపుల రాము తదితరులు పాల్గొన్నారు.

## సౌభాగ్య డిపాజిట్ పథకంతో సౌభాగ్యం మీ ఇంటికి

**- సహకార బ్యాంకులో మహిళలకు ప్రత్యేక డిపాజిట్ పథకం**

**- 333 రోజులకు 8.5శాతం అత్యధిక వడ్డీ రేటు**

**సూర్య మంథని**



ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా దీపావళి కానుకగా మహిళలకు అందిస్తున్న సౌభాగ్యలక్ష్మీ ప్రత్యేక డిపాజిట్ పథకంతో మహిళల ఇంటికి సౌభాగ్యం చేకూరుతుందని మంథని బ్రాంచ్ మేనేజర్ ఉదయశ్రీ అన్నారు. డిపాజిట్ సేకరణలో భాగంగా గురువారం మంథని పట్టణంలోని పలు వీధుల్లో సహకార బ్యాంకు మేనేజర్ ఉదయశ్రీ, బ్యాంకు, సహకార సంఘం సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ డిపాజిట్ల పై ప్రచారం చేస్తూ డిపాజిట్ల సేకరణ చేశారు. ఈ సందర్భంగా సహకార బ్యాంకు మేనేజర్ ఉదయశ్రీ మాట్లాడుతూ సహకార బ్యాంకులో సాధారణ పౌరులకు 8శాతం వడ్డీ రేటు, సీనియర్ సిటిజెన్లు, మహిళలకు 8.5శాతం వడ్డీ రేటు కల్పిస్తున్నామని తెలిపారు. పరిమిత కాలం ఉండే ఈ అవకాశాన్ని బ్యాంకు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డీఈ సందేబోయిన శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్లు పోతరాజు సతీష్ కుమార్, బూడిద వసంత, సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, బ్యాంకు సిబ్బంది అమరేందర్, మహేందర్, మహేశ్వరి, సాయి, సంఘ సిబ్బంది దుబ్బాక సదాశివ్, నారమల్ల విద్యాసాగర్, బొద్దుల సమ్మయ్య, కొత్త స్వప్న, సంగినవేని నరేష్, పైడాకుల రాకేష్, గుడెల్లి మధుమోహన్, రాగం అశోక్, మోత్కూరి సాగర్,తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు భేష్..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పేద ప్రజలకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందిస్తున్న వైద్యుల,సిబ్బంది సేవలు అభినందనీయమని వైద్య విధాన్ పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. గురువారం పెద్ద పెల్లి ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రినీ పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో క్లిష్టమైన శత్ర చికిత్సలను వైద్యులు విజయవంతంగా నిర్వహిస్తుండడంతో వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఆసుపత్రిలో వైద్య సేవలు గణనీయంగా పెరిగినందున మెడికల్ సూపరింటెండెంట్, వైద్యులు సిబ్బంది ను కమిషనర్ ప్రశంసించారు. రాష్ట్రంలోనే అత్యుత్తమ ఆస్పత్రులలో ఒకటిగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ప్రదర్శన నిలుస్తుందని, ఇదే స్ఫూర్తి భవిష్యత్తులను కొనసాగించాలని కమిషనర్ సూచించారు. వైద్యులంతా సకాలంలో విధులకు హాజరవుతూ ఔట్ పేషెంట్ సేవలలో పాల్గొనాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.అనంతరం నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను పరిశీలించి కాంట్రాక్టర్కు వేగవంతంగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని తెలిపారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జీఎం హెచ్ఆర్ డి సేవలు గణనీయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో జీఎం (హెచ్ఆర్ డి)టి. వెంకట రాంరెడ్డి సేవలు గణనీయమని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. ఈ నెల 31 న పదవి విరమణ పొందనున్న జీఎం (హెచ్ఆర్ డి)టి.వెంకటరాంరెడ్డి తొలిసారి ఆర్జీ-2 ఏరియాకు వచ్చిన సందర్భంగా అధికారుల బృందం శాలువాతో సన్మానించారు. సంస్థలో 41 సం. ల సుధీర్ఘ కాలం చేసిన సేవలను కొనియాడి, వారు అందరికి ఆదర్శప్రాయుడయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రాముడు, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, ఐఈడి అధికారి మురళి కృష్ణ, వర్క్ షాప్ డిజిఎం రాంరెడ్డి, ఫైనాన్స్ అధికారి తిరుపతి రెడ్డి, హబీబ్ హుస్సేన్, ఎస్టేట్ అధికారిణి సునీత, ఐటి మేనేజర్ అశ్విని, సివిల్ ఎస్ఈ రాజు, పర్సనల్ డివైపియం వంశీధర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్ పాల్గొన్నారు.

## మంచి నీటి సమస్య తీర్చాలని కమిషనర్ కి వినతి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం తమ వార్డులో గల తాగునీటి సమస్య పరిష్కారించాలని కోరుతూ 11వ వార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో తాగునీటి పైపు లైను లేక పోవడంతో చాలా కాలంగా నీటి కోసం బోరుబావిపై ఆధారపడుతున్నామని,ఇప్పుడు బోరుబావి కురుకుపోవడంతో సమస్య మొదలైందనీ,మున్సిపల్ అధికారులు పైపులైను వేస్తున్నామని చెపుతున్నారు కాని వేయడం లేదనీ వాపోయారు.స్నానాలకు,ఇతర అవసరాలకు నీరు లేని పరిస్థితి ఉందని,సమస్య వెంటనే పరిష్కరించాలని కమిషనర్ ను కోరినట్లు కాలని వాసులు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కాలని వాసులు రజిత,కళావతి,శ్రీనివాస్,రాజు,మ్యాకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలనీ వినతి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని 8వ వార్డు ప్రజలు తమ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలనీ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ కు గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలని వాసులు మాట్లాడుతూ రోడ్డు మొత్తం గుంతలు ఏర్పడి, నీరు నిల్వడంతో నడవడం కూడా కష్టంగా మారిందని, నిరంతరం ట్రాక్టర్లు వెళ్ళడంతో పరిస్థితి ఇంకా దిగజారిందని,సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలనీ ,లేకుంటే మొరం అయిన పోయించాలని కమిషనర్ ను కోరినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలని వాసులు పల్లికొండ గంగాధర్,దువ్వక మహేష్,కల్లెడ గణేష్,అంజయ్య,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యాశాఖ నిర్ణయానికి హర్షించిన ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు గ్రీన్ బ్యాడ్జీలు ధరించి రాష్ట్ర పాఠశాల విద్యా శాఖకు కృతజ్ఞతలు తెలియజేషారు ఈ సందర్భంగా సనుగుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ భాద్యతలను ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకే అప్పగించడాన్ని హర్షిస్తూ ఉన్నతధికారుల నిర్నయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు సింగిరెడ్డి జలేందర్ రెడ్డి, గడప రఘుపతి రావు, మొలిగె శంకరయ్య, గుర్రం కృష్ణారెడ్డి జువ్వాడి అనిల్ రావు దర్మపురి శ్రీనివాస్ వేముల సుజాత, రాకం రవి కుమార్ కాపిల్ల నరేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సిపిఆర్‌పై విద్యార్థులకు అవగాహన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలిక పాఠశాలలో, మల్యాల గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాలలో గురువారం ప్రభుత్వ డాక్టర్ శ్రీ చందన సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుండె నొప్పి వచ్చి ఒక వ్యక్తి కింద పడిపోతే సిపిఆర్ చేసే విధానంపై విద్యార్థులకు డాక్టర్ శ్రీ చందన చేసి చూపించారు. మీరు కూడా ఒక వ్యక్తి గుండె నొప్పి వచ్చి మీ ముందు పడిపోతే మీరు కూడా ఇలాగే ప్రయత్నిస్తే ఆ వ్యక్తి ప్రాణాలనుంచి కాపాడగలిగే అవకాశం ఉంది. గుండె నొప్పి వచ్చిన వ్యక్తి మెలకువ వచ్చినాక వెంటనే ఆసుపత్రికి తరలిస్తే ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడిన వాళ్ళమవుతామని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా కళ్ళను ఎలా కాపాడుకోవాలి ఎలాంటి ఆహారం తీసుకోవాలి పలు విషయాలపై విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ భాగ్య లక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ నీరజ, ప్రిన్సిపాల్ శ్రీదేవి, పోచయ్య, ఏఎన్ఎం లు సరోజన, సుధ, రజిత ఆశాలు భూలక్ష్మి, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**సూర్య ధర్మపురి:**



గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన విరాళా ప్రకారం ధర్మపురి పట్టణానికి చెందినా చొప్పరి పృధ్వీరాజ్ అనే వ్యక్తి గంజాయి సరపరా చేస్తున్నారనే సమాచారం తో ధర్మపురి నుండి నరసయ్య పల్లె రహదారిలో వాహనాలు తనిఖీ చేయగ నిందితుని వద్ద 103 గ్రాముల గంజాయి పట్టుకున్నామన్నారు. పంచనామ నిర్వహించి అతని వద్ద నుంచి గంజాయిని, మొబైల్ ఫోన్ స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా వ్యక్తులు గంజాయి సరఫరా చేసిన, కలిగి ఉన్న అట్టి వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు.

## స్వశక్తి విఓఏలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం లో స్వశక్తి విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ లను గురువారం తెల్లవారుజామున పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తమ హక్కుల సాధన కై జీతాలు పెంచాలని నినాదంతో హైదరాబాద్ కి ధర్నా కు వెళ్లుతున్నారనే సమాచారంతో ముందస్తుగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. విఓఏ లు రాజేశ్వరి, శ్యామల, కనకలక్ష్మి, సువర్ణ, పద్మ, మణెమ్మ, సుమలత, సునీత, ఆపరేటర్ హరి ని అదుపులోకి తీసుకోని తర్వాత వదిలివేశారు.

## ప్రభుత్వ 108 సి పి ఆర్ సేవలపై విద్యార్థులకు అవగాహనా

**సూర్య చందుర్తి**

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున చందుర్తి, రుద్రంగి 108 అంబులెన్స్ లోని సిపిఆర్ ప్రోగ్రామ్ గురించి పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులు, అంబులెన్స్ సిబ్బంది వెంకటరమణారెడ్డి, గణేష్ నాయక్, తోట నరేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాకీ కార్డు పేరిట బీఆర్ఎస్ నాటకాలు హాస్యాస్పదం

**- కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ప్రచారం కాదు - 2027 గోదావరి పుష్కరాలు నభూతో న భవిష్యత్తుగా నిర్వహిస్తాం**

**- ప్రజల ప్రయోజనమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి**



బాకీ కార్డు పేరిట బీఆర్ఎస్ చేస్తున్న నాటకాలు హాస్యాస్పదమని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ధర్మపురి పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురు వారం పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్క హామీని సైతం పూర్తిగా అమలు చేయలేకపోయిందన్నారు. ఇప్పుడు 'బాకీ కార్డు' పేరుతో ప్రజల మధ్యకు రావడం సిగ్గు చేటు విషయమని మంత్రి ధ్వజమెత్తారు.పదేళ్ల పాలనలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో ఎన్ని నెరవేర్చారో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రు లు బహిరంగ చర్చకు రావాలనీ,తేదీ, సమయం మీరే చెప్పండి - మేము సిద్ధమే అని అడ్లూరి సవాల్ విసిరారు. ప్రజల బాకీలు తీర్చకుండా ప్రజల కష్టంతో నిండిన రాష్ట్రాన్ని అప్పుల బాట పట్టించి, ఇప్పుడు ప్రజలే మోసపోయినట్లు నటించడం హాస్యాస్పదమని,ఈ సారి ప్రజలే తీర్పు చెప్పి నిజమైన బాకీ తీర్చేస్తారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి కాదు, ప్రచా రానికి ప్రభుత్వ ఖజాన నుండి కోట్ల రూపా యలు ఖర్చు చేశారనీ అన్నారు.ప్రజల పన్నులతో కేటీఆర్ టిఆర్ఎస్ పార్టీని నడిపారని రుణాల మడుగులోకి నెట్టిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుందని తెలిపారు.కాంగ్రెస్ మాట ఇస్తే తప్పక నెరవేర్చుతుందనీ మంత్రి అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఇరవై నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోంది.ప్రజల విశ్వాసమే మా బలం, ప్రజల మద్దతుతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నామని మంత్రి తెలిపారు. ధర్మపురి అభివృద్ధి పనులకు వేగం వచ్చింది. డిగ్రీ కళాశాల జీఓ త్వరలో వస్తుందన్నారు.గోదావరిలో మురుగునీరు కలవకుండా రూ.17 కోట్లతో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు జరుగు తోందనీ తెలిపారు. రోళ్లవాగు ప్రాజెక్టు పనులు ఇరిగేషన్, ఫారెస్ట్ శాఖల మధ్య సమన్వయ లోపంతో నిలిచిపోయాయనీ త్వరలో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలో సమీక్ష నిర్వహించనున్నామనీ తెలిపారు. ధర్మపురికి బస్‌డిపో, పాలిటెక్నిక్ కళాశాలలు త్వరలో ఏర్పాటు కానున్నాయన్నారు.నేరెళ్ల వద్ద రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ కళాశాల నిర్మాణా నికి డిప్యూటీ సీఎం చేతులమీదుగా భూమిపూజ జరగనుందనీ తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ బిల్లులకు జీవం పోశామన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పెండింగ్‌లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ బిల్లులను పరిష్కరించేందుకు ఎస్సీ%-%ఎస్టీ శాఖలకు అత్యవసర నిధుల కింద రూ. 60 కోట్లు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కృతజ్ఞతలు తెలియజేశా రు.గత ప్రభుత్వంలో లిఫ్టులకు నిధులు ఇవ్వక కాంట్రాక్టర్లకు ఇబ్బందులు కలిగించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వా త రూ.82 లక్షల బిల్లులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో సాగునీటి కోసం ఆక్సాయి పల్లె రిజర్వాయర్, స్తంభంపల్లి చెరువు పనులు పూర్తి చేస్తామన్నారు. 2027 గోదావరి పుష్కరాలు నభూతో నభవిష్యత్ రీతిలో నిర్వహిస్తా మన్నారు. 2027 గోదావరి పుష్కరాలు తెలం గాణ చరిత్రలో విశిష్టంగా నిలవనున్నాయనీ ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారని తెలిపారు. పుష్కరాల అభివృద్ధి పనులపై అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతి నిధుల సూచనలు స్వాగతిస్తామని మంత్రి తెలి పారు.బీఆర్ఎస్ నేతలకు ఇప్పుడు ప్రజలే బాకీ వసూలుదార్లు.2028 ఎన్నికల్లో ప్రతి ఓటు తీర్పు గా మారుతుందనీ అన్నారు. కెసిఆర్ పాలనలో వాగ్దానాలు ఆవిరి అయిపోయాయని, ప్రజల ఆశలు చిత్రమై చిద్రమైపోయాయన్నారు. ఇక ప్రజలు నోరు మూయరు పది ఏళ్ల మోసానికి సమాధానం ఓట్లతోనే ఇస్తారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు చిలుముల లక్ష్మణ్, సీపతి సత్యనారాయణ, సుము క్, సింహరాజూ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

**- సిపిఐ నాయకులు డిమాండ్**

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలోని వడ్లు కొనుగోలు కేంద్రాలని సిపిఐ నాయకులు గురువారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే వరి కోతలు మొదలై కేంద్రాలకు వడ్లు వస్తున్నాయని అన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వనికి విజ్ఞప్తి చేసారు. రైతుల దగ్గర దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను దగా చేస్తున్నారని తునికలా కొలతలు శాఖ అధికారుల పర్యవేక్షణ కరువు అయింది అని ఎవ్వరైనా పిర్యాదు చేస్తే తప్ప పట్టించుకోరు అని ప్రతీ గ్రామం లో అధికారులు పర్యవేక్షణ చేయాలనీ అన్నారు రైతులకు టార్పాలిన్లు వడ్లు పట్టే జల్లెడ మంచినీటి వసతులు కల్పించాలి అని అన్నారు అకాల వర్షాలు ఉన్నందున రైతు లకు దళారులు చెప్పిన రేటుకె ఇస్తున్నారు. అని ప్రభుత్వం చోరువా చూపి మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ అన్నారు. తూకంలో అవకాతవకలు లేకుండా చూడాలి అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో మండల కార్యదర్శి చొక్కల్ల శ్రీశైలం జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతలా అంజిరెడ్డి మండల సహాయ కార్యదర్శి కూన మల్లయ్య గన్నేరు వారం సిపిఐ కార్యదర్శి బోయిని మల్లయ్య సహాయ కార్యదర్శి బొమ్మకంటి అంజయ్య చారిఎండీ నాయిమ్ దామా సంపత్ కాంతలా విజేందర్ రెడ్డి పబ్బతి మల్లారెడ్డి కాంతలా నర్సింహా రెడ్డి కూనా నర్సయ్య కాంతలా కొండల్ రెడ్డి తాటికొండ రాజు పండుగ రవీందర్ రెడ్డి కాంతలా రాజిరెడ్డి కోర్వి చెంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో విద్యార్థులకు అండగా ఉంటా..

**- మాజీ సర్పంచ్ రావుల రమేష్**

**- విద్యార్థులకు డ్రెస్సులు యూనిఫార్మ్స్ పంపిణీ..**

**02 సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామం లో యుపిఎస్ స్కూల్ (చిన్న బడి) లో గురువారం నుస్తులాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ తిమ్మా పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావుల రమేష్ సుమారు 25 మంది స్కూల్ విద్యార్థులకు సుమారు 20వేల నుంచి 30 వేల విలువచేసే డ్రెస్సులు యూనిఫార్మ్స్ అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రావుల రమేష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లోనూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వారికి నిరంతరం అండగా ఉంటానని సాయం చేస్తానని పేర్కొన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని లక్ష్యసాధనకు కృషి చేయాలని సూచిం చారు. ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని రావుల రమేష్ పేర్కొన్నారు. విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని కోరుకుంటూ స్కూల్ పిల్లలు టీచర్లు రావుల రమేష్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి నూనె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికఆహారం.పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఐ సి డి యస్ సూపర్ వైజర్ ప్రతిభ**

**సూర్య మెట్‌పల్లి**

పట్టణంలోని కాశిబాగ్ అంగన్ వాడి సెంటర్ లో పోషణ్ మహా కార్యక్రమం ఐ సి డి యస్ సూపర్ వైజర్ ప్రతిభ ఆధ్వర్యంలొ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ మాట్లాడుతూ గర్భిణీ లు బాలింతలు. పిల్లలు పౌష్టికా ఆహారం తొ పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని కుటుంబ సభ్యులకు కూడా ఈ



విషయాన్ని తెలిపి అందరూ ఆరోగ్యంగా ఉండాలని మనం రోజు తీసుకునే ఆహారం లొ ఉప్పు. చక్కెర. నూనె లు తక్కువ సంఖ్యలో వాడాలని విటమిన్స్ ప్రోటీన్స్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ఈ కార్య క్రమంలో సూపర్ వైజర్ ప్రతిభ, అంగన్ వాడి టీచర్ అనురాధ. ఆయా స్వరూప, బాలింతలు, గర్భిణీ లు, పిల్లలు, పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ట్రాన్స్‌కో, డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ క్రీడా పోటీలు ప్రారంభం

**సూర్య కరీంనగర్ టౌన్**



టి.జి. ట్రాన్స్‌కో, డిస్క మ్స్ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న ఇంటర్ సర్కిల్ బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ గురువారం రోజున కరీంనగర్ సర్కిల్ ఆవరణలో ఘనంగా ప్రారంభమైంది. ఈ క్రీడా పోటీలను స్పోర్ట్స్ కౌన్సిల్, ఓఎంసీ సర్కిల్, కరీంనగర్ ఆధ్వర్యంలో అక్టోబర్ 16 నుండి 18 వరకు నిర్వహిస్తున్నారు.ప్రారంభ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా జె. విజయ్ కుమార్ పాపారావు, చీఫ్ ఇంజనీర్ (జోన్), కరీంనగర్ హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాకుండా, బృంద స్ఫూర్తిని పెంపొందిస్తా యి" అన్నారు.కార్యక్రమంలో ఎన్. శ్రీనివాస్ (SE/OMC &అధ్యక్షులు, స్పోర్ట్స్ కౌన్సిల్),ఎం.రమేష్ బాబు (SE/Op, కరీంనగర్), ఎన్. జగన్నాథ్ (స్పోర్ట్స్ ఆఫీసర్),పి.రఘునందన్ (వైస్ ప్రెసిడెంట్, స్పోర్ట్స్ కౌన్సిల్), జి. శ్రీనివాస్ రెడ్డి (జనరల్ సెక్రటరీ, స్పోర్ట్స్ కౌన్సిల్) పాల్గొన్నారు.ఈ టోర్న మెంట్‌లో టేబుల్ టెన్నిస్‌కు 10 జట్లు, బాస్కెట్‌బాల్‌కు 7 జట్లు తెలంగాణ ట్రాన్స్‌కో, డిస్కమ్స్ సర్కిళ్ల నుండి పాల్గొంటున్నాయి.

## ఆహారం ఆరోగ్య నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది

**- ప్రధాన శాస్త్రవేత్త డా. ఎ. శ్రీనివాస్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రపంచ ఆహార దినోత్సవం సంద ర్భంగా రామగిరి మండలం పన్నూ ర్ గ్రామంలోని కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలో కృషి విజ్ఞాన్ కేంద్రం-రామగిరి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన్ కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డా ఎ. శ్రీనివాస్ విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన ఆహారం ఆరోగ్య నిర్మాణంలో మరియు శ్రేయస్సు లో ఎంత ముఖ్యమైన పాత్ర పోషిస్తుందో వివరించారు. అలాగే బాలికల ఎదుగుదల మరియు అభివృద్ధికి పోషకాహార ప్రాముఖ్యతను ప్రస్తావించారు. డా. బి. నవ్య విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ శరీరానికి అవసం మైన అన్ని పోషకాలు, విటమిన్లు అందుకునే విధంగా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఆమె యౌవన దశలో బాలికలు ఎదుర్కొనే సమస్యలు మరియు వాటిని అధిగమించే మార్గాలను కూడా వివరించారు. కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు మంజు విద్యార్థినులకు అందజేస్తున్న ఆహార నియమాలు, అలాగే వారి శారీరక మరియు మానసిక అభివృద్ధి కోసం పాఠశాలలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా 8వ, 9వ తరగతి విద్యార్థినుల కోసం చిన్న వ్యాసరచన పోటీ నిర్వహించగా, విజేత లకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా. వై. వెంకన్న (పంట సంరక్షణ శాస్త్రవేత్త), డా. బి. భాస్కర్ రావు (హార్టికల్చర్ శాస్త్రవేత్త), డా.కిరణ్ పిల్లి (మట్టి శాస్త్రవేత్త), కస్తూర్బా పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై అయోమయం సృష్టించిన కాంగ్రెస్ సర్కార్

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

**సూర్య కరీంనగర్**



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం గందరగోళ పరిస్థితులు సృష్టించిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర విమర్శించారు. హైకోర్టు, సుప్రీంకోర్టులు పాత రిజర్వేషన్ విధానంలోనే ఎన్నికలు నిర్వహించవచ్చని స్పష్టం చేసినప్పటికీ, ప్రభుత్వం రాజకీయ డ్రామాలు మొదలుపెట్టిందని ఆయన తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో ఎన్నికలను వాయిదా వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లాభాల కోసం ప్రజలను మోసం చేస్తోందని అన్నారు.గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కేంద్ర నిధులతో (ఈజీఎస్) జరుగుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం వాటి ఘనత తమదేనని చూపించడం దారుణమన్నారు. గ్రామ పరిపాలన వ్యవస్థ పూర్తిగా పతనం అయిందని, గ్రామ స్థాయి నాయకులు గడ్డుకాలంలో ఉన్నారన్నారు.రిజర్వేషన్ల అంశంలో కోర్టులు స్పష్టం చేసినా, కాంగ్రెస్ మాత్రం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని కళ్యాణ్ చంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "లోకల్ ఎలక్షన్స్ నిర్వహించాలనే ఆలోచనే ఇప్పట్లో ప్రభుత్వానికి లేదనేది స్పష్టంగా కనిపిస్తోంది" అని అన్నారు.

# బీసీలకు 65 శాతం రిజర్వేషన్ కల్పించాలి...

**సూర్య, గొల్లపల్లి**

బీసీలకు 65 శాతం రిజర్వేషన్ కల్పించాలనీ కోరుతూ బీసీ జేఏసీ వారు డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరుగంటి భార్గవ రామ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నెల 18వ తేదీ నాడు బిసి జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్ ఉన్న సందర్భముగా గొల్లపల్లి మండల కేంద్రంలో కూడా సంపూర్ణ బంధు పాటించాలని కోరుతూ, ఈ సమావేశానికి అతిధులు జగిత్యాల జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ అధ్యక్షులు మానాల కిషన్, నాయి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గంగారం మాదిగ మరియు జిల్లా రజక సంఘం అధ్యక్షులు నారాయణ గారు జ్యోతిబాపూలే విగ్రహానికి పూలదండలు వేసి సమావేశాన్ని ప్రారంభించినారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత 78 సంవత్సరాల నుండి బీసీలు అన్ని రకాలుగా వెనుకబడి ఉన్నారనీ, ప్రస్తుతం 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో కొందరు రిజర్వేషన్ల వ్యతిరేకులు హైకోర్టులో మరియు సుప్రీంకోర్టులలో కేసులు వేసి బీసీలకు జనాభా ప్రతిపాదికను రావాల్సిన రిజర్వేషన్ల హక్కులను



అడ్డుకుంటున్నారన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నైన్త్ షెడ్యూల్‌లో పెట్టి పార్లమెంటులో రాజ్యసభలో ఆమోదించి బీసీలకు జనాభా ప్రకారం 65 శాతం కల్పించాలని, రిజర్వేషన్ల శా తాన్ని 50 శాతం ఉన్నదాన్ని వివిధ వర్గాలకు జనాభా కులగణా ను చేసి వంద శాతం పెంచి రిజర్వేషన్ల ప్రక్రియను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది. అలాగే సంచార జాతులకు ఎంబీసీ కులాలకు రిజర్వేషన్లలో వారి వారి జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలని, విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీలను అణగా దక్కుతున్న విధానాన్ని ఈ సందర్భంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్లు తెరిచి ఉద్వృతమైతున్న బీసీ ఉద్యమాన్ని చూసిన రిజర్వేషన్లను వంద శాతానికి పెంచి అందులో బీసీలకు 60 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప మానాల కిషన్ నాయి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గంగారం రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓరగంటి భార్గవరాం, గొల్లపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంగుడపు తిరుపతి, కాళ్ల రాజయ్య, ముదిరాజ్ ఇలవేణి జలపతి, ముదిరాజ్ శ్రీపతుల శంకరయ్య, ముదిరాజ్ ఎలివేణి గంగయ్య, ముదిరాజ్ చెవుల మద్ది హనుమాన్లు, సాన స్వామి, కందుకూరి తిరుపతి, రాగల శంకర్, రజక రజక నాయి బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు ఎనగందుల అశోక్, విజయకుమార్, శేఖర్, రఘు సుందర్, తిరుమలేష్, ఎనగందుల లక్ష్మీరాజ్యం, పొలాస మల్లయ్య, రాజు, శంకర్, గంగన్న, మిల్కూరి నరసయ్య, ఈర్ల తిరుపతి, కురుమ నాగపూర్ మహేష్, కుమ్మరి బాలే అశోక్ మాదిగ, బెస్త బానయ్య, ఏరా వేణి మల్లేష్, ఆవుల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వేదికగా నేడే 'ఫేరియా ఫియెస్టా-2'

**- పర్యావరణహిత స్వదేశీ దీపావళి ఏర్పాట్లు పూర్తి**

**9సూర్య కరీంనగర్**

కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ప్రాంగణంలో అక్టోబర్ 17, 2025న జరగనున్న "ఫేరియా ఫియెస్టా - 2 : స్వదేశీ ఉత్సవం (క్యాంపస్ ఎకో బజార్ ఫర్ స్వదేశీ దీపావళి)" కార్యక్రమం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో పర్యావరణ హిత ఉత్పత్తుల ఎకో బజార్ కోసం వివిధ స్టాల్స్ సిద్ధం చేయబడ్డాయి. ఇందులో స్వయం సహాయక సంఘాలు, స్టార్టప్‌లు, యువ వ్యాపారులు, పర్యావరణహిత ఉత్పత్తుల తయారీదారులు, అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం, ప్లాస్టిక్ రహిత దీపావళిని జరుపుకోవడం, స్థానిక వ్యాపారాలకు ప్రోత్సాహం ఇవ్వడం ఈ ఉత్సవం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థుల సృజనాత్మకతను ప్రదర్శించేందుకు పెయింటింగ్, స్కిట్, సాంస్కృతిక కార్యక్రమాలు, రంగోలి, మెహందీ పోటీలు కూడా నిర్వహించబడనున్నాయి. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి మాట్లాడుతూ "స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ, పర్యావరణ హిత దీపావళిని జరుపుకోవడానికి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజలు అందరూ ఒక వేదికపైకి రావడం ఆనందకరం" అని తెలిపారు. కార్యక్రమ సమన్వయకర్త డా.మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఏర్పాట్లు పూర్తయ్యాయని, రేపు కార్యక్రమం ఘనంగా ప్రారంభమవుతుందని వివరించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాలు అందరూ కలిసి రేపటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ఉన్నారు.




## 18న తెలంగాణ రాష్ట్ర బంద్ విజయవంతం చేయండి

**- పెద్దపల్లి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్ సౌకర్యాన్ని కలగకుండా అడ్డుకుంటున్న కుట్రలను నిరసిస్తూ ఈనెల 18న జేఏసీ రాష్ట్ర బంద్ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని, ఈ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బహుజనులు అందరూ భాగస్వాములు కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 ను వ్యతిరేకిస్తూ కొందరు హైకోర్టుకు వెళ్లడంతో స్టే ఇవ్వడం జరిగిందన్నారు. అగ్రవర్ణాల్లోని పేదలకు 10 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తే బీసీలు స్వాగతించిన విషయాన్ని విస్మరించడం బాధాకరమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే కుట్రలు కుతంత్రాలు పన్నుతూ అడ్డుకునే చర్యలకు పాల్పడడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా ఎంతో రిజర్వేషన్ల వాటా కూడా అంతే స్థాయిలో ఉండాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీ సామాజిక వర్గానికి రాజకీయాల్లో సముచిత ప్రాధాన్యత దక్కడం లేదని దీంతో రాజకీయంగా బీసీలు వెనుకబడి ఉన్నారన్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లోనే కాకుండా చట్టసభల్లో కూడా జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్ కల్పించే విధంగా చట్టం చేయాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆ దిశగా కూడా బీసీల పోరాటం కొనసాగుతుందన్నారు. బీసీల రిజర్వేషన్‌ల సాధన కోసం జేఏసీ ఇచ్చిన కార్యక్రమాలను, చేపడుతూ ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. పదవుల్లో ఉన్న బీసీ నాయకులు తమ పదవులకు రాజీనామాలు చేసి ఉద్యమాన్ని ఉధృతం చేసే పరిస్థితులు కూడా వచ్చే అవకాశాలు లేకపోలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించని యెడల తెలంగాణ సాధన ఉద్యమం మాదిరిగా బీసీల ఉద్యమం కొనసాగించే పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గ అధ్యక్షుడు తోట రాజ్ కుమార్, బీఆర్ ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చ గిరి రాము, బీజేపీ మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్ యాదవ్, పీ. ఏ. సీ. ఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, మోకుదెబ్బ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వెంగలి రాజయ్య, జూలపల్లి మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయి కుమార్, నాయకులు మానక ఓదెలు, సందీప్, శ్రీనివాస్‌లతో పాటు పాల్గొన్నారు.




## పెన్షనర్ల బకాయిలు చెల్లింపునకు రాజీలేని పోరాటం

**- టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పెన్షనర్ల బకాయిలు చెల్లింపులకు రాజీలేని పోరాటం చేస్తున్నామని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో టి.పి.సి.ఏ. జిల్లా స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హరి అశోక్ కుమార్ పాల్గొని పలువురు రిటైర్డ్ ఉద్యోగులకు, అధికారులకు సభ్యత్వం ఇస్తూ వారిని సన్మానించారు. పెన్షనర్స్ వాయిస్ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 మార్చి నుంచి ఇప్పటి వరకు ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల, అధికారుల పెన్షనరీ ప్రయోజనాల బకాయిలు అందక పెన్షనర్లు పలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరీశెట్టి విశ్వనాతం, ఉపాధ్యక్షులు వెల ముల ప్రకాష్ రావు, ఎం.డీ.యాకూబ్, సంయుక్త కార్యదర్శులు కట్ట గంగాధర్, విఠల్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, ధర్మపురి అధ్యక్షులు కే. గంగాధర్, మల్యాల అధ్యక్షులు ఎం.డీ.యాకూబ్,మెట్ పల్లి అధ్యక్షులు మురళి, రాయికల్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు, మధు సూదన్ రావు, వీరారెడ్డి, కరుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రేవా జగిత్యాల జిల్లా కమిటీ ఏకగ్రీవం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా ఆయిల్నేని నరేందర్ రావు, ప్రధాన కార్యదర్శిగా ఎన్నం రాంరెడ్డి, కోశాధికారిగా మామిడాల లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులుగా వెంకటరమణ, నసీం అహ్మద్, కటకం ప్రభు, కరుణశ్రీ, బుర్ర గంగాధర్ లు ఎన్నికయ్యారు. గురువారం జగిత్యాలలో రిటైర్డ్ ఎంప్లాయిస్ పెద్ద ఎత్తున హాజరై కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ కార్యదర్శులుగా సింగని రాందాస్, రావులపల్లి వెంకటరమణ,విమల, చంద్రమౌళి, సంఘని చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పిన్నంశెట్టి శ్రీనివాస్,మోర గోవర్ధన్, అంకం ప్రతాప్, అందె శ్రీనివాస్, బాదం పురుషోత్తం, పైడిపల్లి సత్యనారాయణ రావు, దిండిగాల మురళీకృష్ణ, చింతల రవీందర్ రెడ్డి, రవీందర్‌లు ఎన్నికయారు. ప్రచార కమిటీ కార్యదర్శులుగా గున్న దుబ్బయ్య, బాజోజి శ్రీనివాస్, శ్రీపాద వెంకట రాములు,మండలోజు ఉదయభాస్కర్,పోచయ్య, మానేరు శంకరయ్య, వేణుగోపాల్, దొడ్డ సత్యనారాయణ,రాజేందర్ రెడ్డిలు ఎన్నిక కాగా ఎన్నికల అధికారిగా కోహెడ చంద్రమౌళి,ఎన్నికల పరిశీలకులుగా గద్దె జగదీశ్వర చారి వ్యవహరించారు. ఏకగ్రీవంగా రేవా జగిత్యాల కమిటీని ప్రకటించి ప్రమాణ స్వీకారం చేయించారు.

## హుజురాబాద్‌లో టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు

**- 238.40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో కరీంనగర్ విజిలెన్స్ టాస్క్ ఫోర్స్ అధికారులు గురువారం దాడులు నిర్వహించి, పట్టణ శివారులోని బాలాజీ ట్రేడర్స్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 238.40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారు. విజిలెన్స్ టాస్క్ ఫోర్స్ సిఐ అనిల్, ఎస్ఐ వరుణ్ ప్రసాద్‌లు అక్రమంగా హుజురాబాద్‌లో పిడిఎస్ బియ్యం నిల్వ ఉందన్న సమాచారం మేరకు బాలాజీ ట్రేడర్స్‌లో పరిశీలించగా 238.40 క్వింటాల పిడిఎస్ బియ్యం కనుగొన్నారు. ట్రేడర్స్ యజమాని వేముల మనోహర్‌ను ప్రశ్నించగా... వరంగల్, హన్మకొండ, ఇతర ప్రాంతాలలో తాను పిడిఎస్ ని కొనుగోలు చేసి పక్క రాష్ట్రాలకు పంపుతున్నట్లు అంగీకరించారు. పట్టుకున్న పిడిఎస్ బియ్యాన్ని హుజురాబాద్ ఎమ్ఎల్ఎస్ పాయింటులో భద్రపరిచారు. ఈ దాడుల్లో వారి వెంట హుజురాబాద్ సివిల్ సప్లై డిటి వసంత రావు, ఇల్లందుల వినోద్‌లు ఉన్నారు.

## ఉరి వేసుకొని ఒకరి మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన గుర్రాల రాజేశం (60) అనే వ్యక్తి ఉరి వేసుకుని గురువారం మృతి చెందారు. ఒంటరిగా ఉంటూ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లోనే దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంఘటన స్థలానికి ఎస్సై కొట్టే ప్రసాద్ మరియు ఏఎస్ఐ ఖలీల్ ఖాన్ సిబ్బంది రమీజ్ వచ్చి పరిశీలించారు. మృతుని సోదరుడు గుర్రాల చంద్రమౌళి ఫిర్యాదు మేరకు ఎస్సై కొట్టే ప్రసాద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు అమలు అయిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

## - బీసీ సంఘాల ఐక్య వేదిక

**సూర్య కరీంనగర్**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తరవాతే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కరీంనగర్ జిల్లా బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం TRSMA కన్వీనర్ సౌగాని కొమురయ్యని మర్యాద పూర్వకంగా కలిసి 18న జరుపతలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ కు సహకరించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించి బంద్ కు పూర్తి స్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కరీంనగర్ RTC RM రాజుకి కూడా వినతి పత్రం సమర్పించడం జరిగింది. వారు కూడా సానుకూలంగా స్పందించి బంద్ కు సహకరిస్తామని తెలిపారు. బీసీలకు 42 శాతం



రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ పై హైకోర్టు స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ అన్ని బీసీ సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీ గా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని లేని పక్షంలో బీసీ ల పక్షాన తీవ్ర ప్రతిఘటన ఉంటుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతి నేతలు హైకోర్టులో కేసు వేసి స్టే తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ 18 న రాష్ట్ర వ్యాప్త బంద్ కి పిలుపు నివ్వడం జరిగిందని ఇట్టి బంద్ కు జిల్లా లోని అన్ని విద్యా వ్యాపార సంస్థలు మరియు ఆర్టిసి వారు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక నాయకులు ఎన్నం ప్రకాష్, అది మల్లేశం, కేశిపెద్ది శ్రీధర్ రాజు, నాగుల కనకయ్య గౌడ్, రాచమల్ల రాజు, రంగు సంపత్ గౌడ్, దొగ్గలి శ్రీధర్, మంతెన కిరణ్, మదాసు సంజీవ్, నారోజు రాకేష్ చారి, సిరిశెట్టి రాజేష్, గాలి రవి యాదవ్, నర్సింగోజు శ్రీనివాస్, పెంట శ్రీనివాస్, నితిన్, దేవరకొండ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మచ్చ ప్రభాకర్ రావు జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**



తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు స్వర్గీయ మచ్చ ప్రభాకర్ రావు జయంతి వేడుకలు జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మెతుకు సత్యం ఆధ్వర్యంలో కరీంనగర్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. మచ్చ ప్రభాకర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా పద్మశాలి, చేనేత సంఘం నాయకులు నివాళులర్పించారు. ప్రభాకర్ రావు పద్మశాలి సంఘ బలోపేతానికి, ఐక్యత కోసం రాష్ట్ర వ్యాప్తంగా కమిటీలను ఏర్పాటు చేసి హైదరాబాదులో పెద్ద ఎత్తున పద్మశాలి శంఖారావం సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ వోల్లాల కృష్ణహరి, మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గుడిమల్ల శ్రీకాంత్, సీనియర్ పాత్రికేయులు కొండ లక్ష్మణ్, జిల్లా ప్రచార కార్యదర్శి మార్త ప్రకాష్, ఉపాధ్యక్షులు జక్కని ప్రభాకర్, వేములవిష్ణుమూర్తి, దికొండ లక్ష్మీనారాయణ, స్వర్గం నర్సయ్య, వేముల చంద్రశేఖర్, జిల్లా నాయకులు లెక్కల వేణుగోపాల్, వంగర ఆంజనేయులు, వంగర ఆనందం, మెతుకు కృష్ణ చైతన్య, వంగర రవీందర్, మెతుకు గోపికృష్ణ, నర్సప్ప, మెతుకు వంశీకృష్ణ, ఆదర్శ చేనేత సహకార సంఘం అధ్యక్షులు శ్రీపతి వెంకటేశం, మునీందర్, శేఖర్, శ్రీనివాస్ వివిధ మండలాలకు చెందిన సంఘ నాయకులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన

**సూర్య జమ్మికుంట**

ప్రస్తుత కాలంలో సమాజంలో గుండెపోటుతోఆకస్మిక మరణాలు సంభవించి చాలా కుటుంబాలు తమ కుటుంబ పెద్దను కోల్పోయి రోడ్డున పడుతున్న సందర్భంగా విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కల్పించారు 108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్ జిల్లా మేనేజర్ ఇమ్రాన్ ఆదేశాల మేరకు జమ్మికుంట 108 ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ బలావేని కుమారస్వామి అమిరిశెట్టి బద్రీనాథ్ పైలెట్ .సంపత్ రెడ్డి B రమేష్ ఆకస్మికంగా గుండెపోటు వచ్చినప్పుడు ఆ మనిషిని ప్రక్కన ఉన్నవారు ఎలా బ్రతికించాలి అనే విషయమై సిపిఆర్ అనే ప్రక్రియ గురించి సీజనల్ వ్యాధుల గురించి జమ్మికుంట ప్రభుత్వ పాఠశాల యందు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది కార్యక్రమంలో హెడ్మాస్టర్ బాదం సురేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాలల న్యాయమండలి ప్రారంభించిన ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కావేటి సృజన

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలో జిల్లా బాలల న్యాయమండలిని జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కావేటి సృజన గురువారం ప్రారంభించారు. పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో ఏర్పాటుచేసిన ఈ ప్రత్యేక న్యాయస్థానంలో 18 సంవత్సరాల లోపు నేరా రూపంలో ఎదుర్కొంటున్న బాలలకు సంబంధించి కేసుల విచారణ జరుగుతుందని ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం మాట్లాడుతూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా కలెక్టర్ ఎం హరిత సూచనలతో ఈ జువైనల్ జస్టిస్ బోర్డ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

# ఈనెల 18న బంద్ కు బీసీ ల పిలుపు

**సూర్య జమ్మికుంట**



ఈనెల 18న బీసీ జేఏసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా జమ్మికుంట బందును సంపూర్ణంగా విజయవంతం చేయాలని బిసి ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బేట రవీందర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్ లు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చాణిక్య డిగ్రీ కళాశాల లో బీసీ సంఘాల నాయకుల తో సన్నాహక సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ, ఈనెల 18న శనివారం బీసీ జేఏసీ సంఘాలు ఇచ్చిన బందుకు సంఘీభావం తెలుపుతూ, జమ్మికుంట పట్టణంలో బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు. కావున పట్టణంలోని అన్ని కుల సంఘాలకు చెందిన, అన్ని పార్టీలకు చెందిన, అన్ని వర్గాలకు చెందిన బిసి నాయకులంతా ఒక్క తాటిపై ఉండి బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం చేయవలసిన ఆవశ్యకత అవసరము ఎంతైనా ఉందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక జమ్మికుంట ఇల్లందకుంట హుజురాబాద్ మండలాల లో ఉన్నటువంటి వ్యాపార వాణిజ్య వర్గాలు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా సంపూర్ణంగా బందు పాటించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ముద్రగడ నవీన్ కుమార్, కాసుల కిరణ్ కుమార్, దాసరి రామ్మూర్తి, ధర్మల శంకర్, గుడిమల్ల బలరాం, రాంబాబు, మల్లికార్జున్, ఆకుల పోచయ్య, ఆవుల తిరుపతి, రావుల అశోక్, బూరుగుపల్లి నాగరాజు, కొమ్ము నరేష్, కైలాస కోటి గణేష్, చుక్క భాస్కర్, రాజమౌళి, పూసాల శ్రీనివాస్, అనుదీప్, రాకేష్, శ్రీనివాస్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకలజాతి ప్రజలకోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## - ఎరుకల ప్రజాసమితి రాష్ట్రాధ్యక్షుడు తిరుపతి..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఎరుకలజాతి ప్రజలకు ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించాలని తెలంగాణ ఎరుకల ప్రజాసమితి రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబులో జిల్లాఅధ్యక్షుడు మానుపాటి రవి, రాష్ట్రఉపాధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, పందుల సంఖ్యను తగ్గించడంలో భాగంగా వాటిని చంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. పందులను చంపడం నిలిపివేయాలని అధికారులను కోరారు. పందుల పెంపకముదారులకు ఒక్కొక్కరికి 10 గుంటల చొప్పున స్థలం ఇప్పించాలని, కమ్యూనిటీ హాల్ కట్టించాలని, ఎరుకల నిరుద్యోగులకు మున్సిపల్ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని, బ్యాంకులకు సంబంధం లేకుండా కుటుంబానికి రూ. 10లక్షల రుణాలు అందించాలన్నారు. ప్రభుత్వ కమర్షియల్ భవనాల్లో షట్టర్లు కేటాయించాలని, ప్రతీ జిల్లా కేంద్రంలో ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 5వందలకోట్లు నిధిని విడుదల చేయాలని ఆయన అల్టిమేటం ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి, సంపత్, లోకిని రాజయ్య, రేవెళ్లి శీనయ్య, సార్ల రాజయ్య, కుర్ర శంకర్, మానుపాటి సంపత్, లోకిని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టల్ సిసిహెచ్ 369 "పత్తి పంట" క్షేత్ర ప్రదర్శన

## - ఎకరాకి 16 క్వింటాళ్ల దిగుబడి

## - టిబిఎమ్. మనోహార్ రెడ్డి

**సూర్య రామడుగు**



రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామంలో ఎలుక పల్లి అజయ్ అనే పత్తి రైతు పంట చేనులో క్రిస్టల్ కాటన్ సీడ్స్ ఆధ్వర్యంలో పత్తి పంట క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్టల్ కంపెనీ ప్రతినిధి టీబీఎం మనోహార్ రెడ్డి మాట్లాడుతూ అధిక వర్షాలను సైతం తట్టుకొని అధిక దిగుబడిని ఇస్తుందని అన్నారు. చూసిన ప్రతి రైతు కూడా చుట్టుపక్కల ప్రాంతంలో ఇలాంటి పత్తి క్షేత్రాన్ని చూడలేదని చెట్టుకు సుమారు 80 నుండి 100 కాయలు వరకు ఉన్నాయని సుమారు ఎకరానికి 14నుండి 16 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని తొందర పంట చేతికొచ్చే రకం రెండవ పంట కూడ వేసుకొని రెండు పంటల ద్వారా అధిక లాభాలను చేకూరుస్తుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టల్ కంపెనీ ప్రతినిధి టీబీఎం మనోహార్ రెడ్డి ఎఫ్.ఓ శ్రీకాంత్ అశోక్ రెడ్డి ఉమామహేశ్వర ఏజెన్సీస్ రాజిరెడ్డి దుర్గాదేవి ట్రేడర్స్ ఆశిష్ సురేష్ తదితర డీలర్స్ పి.మల్లారెడ్డి ఫెర్టిలైజర్స్ కార్తికేయ రాజరాజేశ్వర హనుమాన్ మణికంఠ మన్విత్ ఫెర్టిలైజర్స్ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ సుమారు 200 రైతులు డీలర్స్ పాల్గొనడం జరిగింది పత్తి క్షేత్రాన్ని చూసిన రైతులందరూ చాలా సంతోషం వ్యక్తం చేశారు.

# చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు వినతి పత్రం

## - రైతు నరసింహారెడ్డి ఆవేదన

**సూర్య రామడుగు**

తనపై బెదిరింపులకు గురి చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కరీంనగర్ కమిషనర్ గౌడ్ ఆలం ఓ రైతు ఫిర్యాదు చేశారు. వివరాలలోకి వెళితే రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రైతు ఎడవెల్లి నరసింహారెడ్డికి గోపాల్ రావు పేట శివారులోని సర్వేనెంబర్ 803 లో మొత్తం 12 ఎకరాల 37గుంటలు కలదు. ఇందులో ఎడవెల్లి నరసింహారెడ్డికి 9.20 బండి రాజమల్లుకు 1.37 కొల్లూరు రాజయ్య అన్నదమ్ములకు1.20 గుంటల భూమి కలదు. కాగా బండి రాజమల్లు అతని కుమారుడు రాజకుమార్ తరచూ ట్రాక్టర్ తో వచ్చి తన భూమిలో దున్నుతూ అడ్డువచ్చి బెదిరింపులకు గురి చేస్తున్నారని వినతి పత్రం పేర్కొన్నారు. గతంలో పలుమార్లు ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పలుమార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించి అనంతరం మండల సర్వేయర్ తో ఈ సర్వే నెంబర్ల భూములను కొలిపించి హద్దులను కూడా ఏర్పాటు చేసుకున్నారు. కాగా మళ్లీ ఎప్పటిలాగే భూమి వస్తది అంటూ ఏర్పాటు చేసిన హద్దులను తొలగించి తమ్ముడు ఇబ్బందులకు గురి చేస్తున్నారని నరసింహారెడ్డి ఫిర్యాదులో వాపోయారు. తనను బెదిరింపులకు గురి చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేసి రక్షణ కల్పించాలని నరసింహారెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న బిజెపి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

**సూర్య కరీంనగర్ టౌన్**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి తీవ్రంగా విమర్శించారు. గురువారం జిల్లా కమిటీ సమావేశం వర్ణ వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లా డుతూ – "రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించి, గవర్నర్‌కు పంపి ఆరు నెలలు గడిచినా కేంద్రం స్పందించకపోవడం, గవర్నర్ సంతక ం చేయకపోవడం బీసీలపై తీవ్ర అన్యాయం" అని అన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టులో కూడా రిజర్వేషన్లపై స్టే రావడం బలహీనవర్గాల నిరాశకు కారణమైందన్నారు. బీసీ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర బిజెపి సర్కార్ వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐకెపి కొనుగో లు కేంద్రాలు, సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి రైతుల కు మద్దతు ధర కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో వర్ణ వెంకటరెడ్డి, గుడికందుల సత్యం, జి. బీమా సాహెబ్, సుంకరి సంపత్, రమేష్, శీలం అశోక్, డి. నరేష్ పటేల్, కొప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## - టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో టీఆర్పీ పార్టీ ముఖ్య నాయకుల శమావేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా హాజరై మాట్లాడుతూ టిఆర్పి పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల హక్కుల కోసం పుట్టిన పార్టీ టీఆర్పీ పార్టీ అని తెలిపారు. గతంలో అగ్రవర్ణ నేతల చేతిలో సామాన్య వర్గాలు ఎన్నో సార్లు మోసపో యాయని, ఇకపై రాజకీయ అధికారం సామా న్యుల చేతుల్లో ఉండాలన్న లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు స్థాపించారన్నారు. త్వరలోనే కరీంనగర్ జిల్లాలో టిఆర్పి జెండా ఎగురవేయడంతో పాటు, జిల్లా కార్యాలయం ప్రారంభం కాబోతుందని అన్నారు. యధావిధిగా అదే రోజు మల్లన్న ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి మన పార్టీలోకి చేరికలు కుడా వుంటాయని, స్పష్టం చేశారు. మండలాలలో ఉన్న నాయకులు గ్రామాగ్రామానికి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్తూనే సామాజిక న్యాయం సాధన దిశగా కృషి చేయాలని పార్టీని గ్రామ స్థాయి వరకు బలోపేతం చేయాలని తెలియజేసారు. తెలంగాణ రాష్టంలో బీసీల హక్కుల, సామాజిక న్యాయం, మరియు ప్రజల ఆత్మగౌరవం కోసం తీన్మార్ మల్లన్నతో కలసి పనిచేయాలని ప్రతి ఒక్కరు పార్టీకి సైనికుడిగా పని చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. త్వరలో కరీంనగర్ జిల్లాలో నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేసే విధంగా అందరూ కలిసి కష్టపడాలని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో టిఆర్పీ నాయకులు శివరాత్రి మోహన్, భుత్కూరి మధు, దురుశెట్టి చెందు, మంతెన శ్రీకాంత్, ఓర్సు రాజు, మొహమ్మద్ సులేమన్, షేక్ చాంద్ పాషా, మొహమ్మద్ మహబూబ్ అలీ, దారముల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన తాత్కాలిక ఉత్తర్వులను నిరసిస్తూ ఈనెల 18న తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్?ను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీజేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ బీసీ విద్యార్థిసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పల్లె హరికృష్ణయాదవ్, జాతీయ బిసివిద్యార్థి సంఘం జిల్లాఅధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్ మాట్లాడుతూ, ఆర్టీసీ యాజమాన్యం బస్సులు నడపవద్దని, విద్యాసంస్థలు మూసివేయాలని, వ్యాపార సముదాయాలు స్వచ్చందంగా బంద్ పాటించాలని కోరారు. బహుజనుల ఆగ్రహ సెగ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసేలా చారిత్రక ఘట్టంలో ప్రతీ బిసి పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు బందులో పాల్గొనేలా ఒప్పిస్తామన్నారు. బిసి రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వని పార్టీలకు బీసీల ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీనాయకులు రాజం మహంత కృష్ణయాదవ్, అలువాల రాజేందర్, సన్నిహిత్ యాదవ్, రాకేష్ తదితర్లు పాల్గొన్నారు.




# జిల్లా వ్యాప్తంగా కార్డియో పల్మనరీ రెససిటేషన్ (సిపిఆర్) అవగాహన వారోత్సవం ప్రారంభం

**సూర్య మెట్‌పల్లి:-**

పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో కార్డియో పల్మనరీ రెససిటేషన్ (సి పి ఆర్) అవగాహన కార్యక్రమాన్ని గురువారం డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఆకుల శ్రీనివాస్ మెట్‌పల్లి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ గుండె కొట్టుకోవడం ఆగిపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. గుండె కొట్టుకోవడం, శ్వాస తీసుకోవడం లేదా రక్త ప్రసరణ ఆగిపోయిన సందర్భాల్లో, సమీప వ్యక్తులు వెంటనే సిపిఆర్ చేయడం ద్వారా బాధితుని ప్రాణాలను రక్షించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన చెప్పారు.ప్రతి ఒక్కరు సిపిఆర్ చేసే పద్ధతిని నేర్చుకోవడం అత్యవసరమని, దానివల్ల కార్డియాక్ అరెస్టు కారణంగా జరిగే మరణాలను గణనీయంగా తగ్గించవచ్చునని తెలిపారు. ప్రతి సంవత్సరం సుమారు 10 శాతం మరణాలు కార్డియాక్ అరెస్టు వల్లనే సంభవిస్తున్నాయని.ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంచడం ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్వర్ రెడ్డి,డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి,డాక్టర్ తాటిపర్తి శివాని, అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతిభ, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక ఎస్ఐ కూతురు శుభకార్యానికి కాంగ్రెస్ నాయకుల హాజరు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల ఎస్ఐ ఆవుల తిరుపతి దంపతుల కుమార్తె నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి వీణవంక మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక సీనియర్ ప్రముఖులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ?ఈ సందర్భంగా వీణవంక మండల కాంగ్రెస్ తరపున నాయకులు కర్ర భవన్ రెడ్డి, చినాల ఐలయ్య యాదవ్, ఎండి. సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి, పంజాల సతీష్ గౌడ్, ఎల్లారెడ్డి, గెల్లు శ్రీనివాస్, చేపూరి రాజు, కిరణ్ తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అలాగే ఈ కార్యక్రమానికి వీణవంక మండల సీనియర్ రిపోర్టర్ రజాక్ హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నాయకుల బృందం ఎస్ఐ ఆవుల తిరుపతి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, చిన్నారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

# వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ హెల్మెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలి.

## - ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్.

**సూర్య జిగిత్యాల:**

పద్దెనిమిది సంవత్సరాలు దాటిన తరువాత తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని, హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. జగిత్యాల జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు స్థానిక ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు 18 సంవత్సరాలు దాటిన తరువాత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని అదేవిధంగా హెల్మెట్ ధరించాలని కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పించారు. టౌన్ ఎస్ఐ రవి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ నుండి నుండి వచ్చిన లింకులు ఓపెన్ చేయవద్దని విద్యార్థులు ఫోటోలు స్టేటస్ లో గాని ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ చేయకూడదని పోస్ట్ చేసిన పక్షంలో ఏఐ ద్వారా మార్ఫింగ్ చేసి బ్లాక్మెయిల్ చేసే అవకాశం ఉన్నందున ఫోటోలు పోస్ట్ చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్, పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో గర్భిణీలకు సీమంతం, పోషణ్ అభియాన్ పథకం

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం రైతు వేదికలో గురువారం పోషణ్ అభియాన్ మాసం ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహితమైన ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి గర్భిణీలకు సీమంతం నిర్వహించారు. పోషకాహారం యొక్క ప్రాముఖ్యత పై మహిళలకు, ప్రజలకు అవగాహన కల్పించారు. గర్భిణీల ఆరోగ్యం, పోషణ పై సమగ్ర సమాచారం అందించి, వారి సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పోషణ్ అభియాన్ ద్వారా మహిళలు, పిల్లల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని సరస్వతి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీలత, డీఎంహెచ్ఓ చందు, ఎంఆర్ సురేఖ, ఎంపిడివో కృష్ణ ప్రసాద్ తో పాటు ఇతర అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సీతంపేట వాసి గట్టయ్య యాదవ్‌కు కామర్స్‌లో డాక్టరేట్

**సూర్య, ఇల్లందకుంట**

మండలంలో ని సీతంపేట గ్రామానికి చెందిన బక్కతట్ల గట్టయ్య ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలో డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ డి. చెన్నప్ప పర్యవేక్షణలో ఈ- నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ ఇన్ తెలంగాణ - ఏ స్టడీ ఆఫ్ సెలెక్ట్ డిస్ట్రిక్ట్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై గట్టయ్య చేసిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ అధికారులు ఆయనకు పి హెచ్ డి పట్టాను ప్రధానం చేసినట్లు ప్రకటించారు. ప్రస్తుతం గట్టయ్య హనుమకొండలోని భీమారంలో ఎన్ ఆర్ ఐ జూనియర్ కళాశాల లో డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా సీతంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి తెడ్ల ఓదెలు, మాజీ సర్పంచ్ మూడెత్తుల వెంకటస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజం వెంకటస్వామి తో పాటు విద్యావంతులు ముడతనపల్లి మధుసూదన్ దాసరి కుమారస్వామి, మేకల కృష్ణ బక్కతట్ల బిక్షపతి,మేకల గణేష్ తెడ్ల బాబయ్య బకతట్ల రవీందర్, లు గట్టయ్య ను అభినందించారు.



# ప్రజాసేవలో వాలంటీర్లు అందిస్తున్న సేవలు మరువలేనివి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ సంస్థల్లో వాలంటీర్లుగా సేవలందిస్తున్న వారికి తగిన గుర్తింపు లభించాలని యాదవ చారిటబుల్ ట్రస్ట్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. పెద్దపల్లి ప్రధాన ఆసుపత్రిలో వాలంటీర్లుగా సేవలందిస్తున్న నలుగురికి యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో గురువారం రూ.4వేల అయిదువందలు చొప్పున గౌరవవేతనం అందించారు. ఈసందర్భంగా మాజీ జెడ్పిటీసి గంట రాములుయాదవ్, అఖిల భారత యాదవమహాసభ జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, వాలంటీర్లు ప్రజాసేవలో చూపుతున్న అంకితభావం ప్రశంసనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకాంక్షను వెలుబుచ్చారు. గౌరవవేతనం అందించడంలో సహకరించిన గంట రాములుయాదవ్, మేకల మల్లేశంయాదవ్, సందనవేని రాజేందర్ యాదవ్, గొడుగు రాజకుమార్ యాదవ్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్, సభ్యులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, మేకల కొమురయ్య యాదవ్, మల్లెత్తుల నాగరాజుయాదవ్ పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసు నమోదు , నిందితుడు అరెస్ట్.రిమాండ్.

## - సిరిసిల్ల రూరల్ సిఐ కే.మొగిలి.

**సూర్య సిరిసిల్ల**

మండలంలోని కందికట్కూరు గ్రామానికి చెందిన నక్క రవి పై హత్యాయత్నం కేసు నమోదు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిరిసిల్ల రూరల్ సిఐ కె. మొగిలి తెలిపారు. గురువారం కంది కట్కూర్ గ్రామ పంచాయతీ ఎదుట అదే గ్రామానికి చెందిన జక్కుల శ్రీనివాస్ అనే వ్యక్తికి,నక్క రవి అనే ఇరువురికి వ్యక్తికి గతంగా కొంతకాలంగా డబ్బుల విషయం లో గొడవలు అవుతున్నట్లు, డబ్బుల విషయం లో విసిగి పోయిన నక్క రవి అనే వ్యక్తి జక్కుల శ్రీనివాస్ ను చంపివేయాలనే ఉద్దేశం తో కూరగాయలు కత్తిరించే చాకు తో దాడి చేయగా శ్రీనివాస్ గాయాలు అయ్యాయి. బాధితుడు జక్కుల శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు ఎస్సై సిరిసిల్ల అశోక్ కేసు నమోదు చేయగా విచారణ చేపట్టిన సిరిసిల్ల రూరల్ సీఐ కే.మొగిలి నిందితుడైన నక్క రవి ని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం తరలించినట్లు తెలిపారు.

# నిజామాబాద్ గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య కోనరావుపేట**

నిజామాబాద్ గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముశ్నం రాజయ్య గౌడ్, ఉపాధ్యక్షుడిగా జవ్వాజి శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా గుండ మహేష్ గౌడ్, కార్యదర్శిగా గుండ తిరుపతి గౌడ్ లను ఎన్నుకున్నారు.